neelagirivartha@gmail.com

# నీలగిరి వార్త

మన కోసం మన వార్త

NEELAGIRI VARTHA TELUGU DAILY

03 | 17 శుక్రవారం, ఏప్రిల్ 2026

# మహిళా బిల్లుతో ఏ రాష్ట్రానికి నష్టం లేదు

**న్యూఢిల్లీ,ఏప్రిల్16నీలగిరి వార్త:**

మహిళా రిజర్వేషన్ల అమలుతో ఏ రాష్ట్రానికి గానీ, పురుషులకు గానీ ఎలాంటి నష్టం జరగదని కేంద్ర న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్వాల్ స్పష్టం చేశారు. చట్టసభల్లో మహిళా రిజర్వేషన్ల కు తుది రూపం ఇచ్చేందులుగా కేంద్రం 3 కీలక బిల్లులను లోక్‌సభలో ప్రవేశపెట్టింది. అనంతకు ఉపకోటా కూడా లభిస్తుందని కేంద్ర మంత్రి వివరించారు. అనంతరం ఈ బిల్లులను వ్యతిరేది. 2023 కంటే ముందు ఐదుసార్లు మహిళలకు సంబంధించిన చట్టాలు వచ్చాయి. కాంగ్రెస్ పార్టీ మహిళల రిజర్వేషన్లకు అనుకూలంగా ఉంది. మహిళా రిజర్వేషన్ల బిల్లు ఆమోదం పొందిన నాటినుంచే వాటిని అమలుచేయాలి. మహిళా రిజర్వేషన్లను లోక్‌సభ స్థానాల పెంపునకు ముడిపెట్టవద్దు. డీలిమిటేషన్ కమిషన్ ఏర్పాటుచేస్తామని గతంలో హోం మంత్రి చెప్పారు. మహిళా రిజర్వేషన్లను మరింత ఆలస్యం చేయాలని కేంద్రం చూస్తోందని కాంగ్రెస్ ఎంపీ విమర్శించారు.

# టీడీపీ రాష్ట్ర కార్యదర్శి గా ఆశీ ష్ లాల్.

**కొవ్వు నీలగిరి వార్త ప్రతినిధి**

కొవ్వూరు నాడు టీడీపీ కార్యకర్తగా తన తండ్రి, అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి నేతృత్వం లో ప్రజలు, టీడీపీ పార్టీ అభిమానులతో కలిసి ఓ కార్యకర్తగా తిరిగిన కొత్తపల్లి ఆశీష్ లాల్ నేడు టీడీపీ అధిష్టానం ప్రకటించిన టీడీపీ కమిటీ లో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి పదవి ని చేజిక్కించుకున్నారు. యువకుడైన ఆశీష్ గతం లో తెలుగు యువత రాష్ట్ర ఉపాధ్యక్షులు గా పార్టీ కి సేవలు అందించారు. ఈ నేపథ్యం లోనే తాజాగా టీడీపీ ని బలోపేతం చేసే విధంగా పార్టీ అధిష్టానం ఆశీష్ లాల్ కు రాష్ట్ర కార్యవర్గం లో చోటు కల్పించారు. పార్టీ అధికారం లోకి రావాలని టీడీపీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ తో పాదయాత్ర లో పాల్గొని అధిష్టానం దృష్టి లోకి వెళ్లిన ఆశీష్ ప్రస్తుత రాష్ట్ర ఎస్సి కమిషన్ చైర్మన్ కె.ఎస్.జవహర్ తనయుడుగా పార్టీ లో ఇప్పటికే గుర్తింపు పొందిన లాల్ రాజకీయంగా మరింత ఎదుగుదలకు ఈ కార్యదర్శి పదవి దోహద పడుతుందని టీడీపీ వర్గాలు భావిస్తున్నాయి.



# విశ్వహిందూ సమ్మేళనమునకు తరలి వెళ్దాం

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలోని తేదీ 16 ఏప్రిల్ ఆదివారం రోజున శ్రీ షిరిడి సాయిబాబా ఆలయంలో విశ్వహిందూ పరిషత్తు సోదరుల ఆగమనం సంతోషదాయకం. వేములవాడలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో విశ్వహిందూ సమ్మేళనం. 19 ఏప్రిల్ ఆదివారం రోజున సాయంత్రం 5. గంటలకు జరుగును కావున శిరిడి సాయిబాబా భక్త సమాజం అందరూ కూడా ఇట్టి సభను విజయవంతం చేయాలని విశ్వహిందూ పరిషత్ గడప కిషోర్ రావు మరియు శ్యాంసుందర్ కోరిన మేరకు శ్రీ షిరిడి సాయిబాబా ఆలయ అధ్యక్షులు వారాల దేవయ్య ఉపాధ్యక్షులు కోనమ్మ గారి నాగరాజు కార్యదర్శి గంప రాజేందర్.కార్యవర్గ సభ్యులు పీచర్ రవీందర్ రావు కూర రమేష్. కే శ్రీనివాస్ పి ప్రియాంక. ఆచార్యులు రాజేంద్ర చారి తప్పకుండా విశ్వహిందూ పరిషత్ సమ్మేళనం ను విజయవంతం చేసుకుందాం అని తెలియజేయడమైనది. ఇట్టి కార్యక్రమంలో మమ్మల్ని పాత్రుల్ని చేస్తున్నందుకు విశ్వహిందూ పరిషత్ సోదరులకు వారాల దేవయ్య కృతజ్ఞతలు తెలియజేశారు





# రఘురామకృష్ణను అనర్హుడుగా ప్రకటించాలి

**కొవ్వూరు నీలగిరి వార్తప్రతినిధి**



కొవ్వూరు ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ స్పీకర్ రఘురామ కృష్ణారాజు ను అనర్హుడుగా ప్రకటించి పదవీనుండి బర్త్ రఫ్ చెయ్యాలని క్రిస్టియన్ సేవా సంఘ్ జాతీయ కన్వీనర్ బొంతా శ్యామ్ రవిప్రకాష్ ప్రభుత్వాని డిమాండ్ చేశారు ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికై రాజ్యాంగం మీద ప్రమాణం చేసిన వ్యక్తి మత విద్వేషాలు రెచ్చగొట్టడం దుర్మార్గం అని పేర్కొన్నారు ఆకివీడు పెద్దపేటలో వున్నా మాలలపై అక్రమ కేసులు భానయంచి భయభ్రాంతులకు గురి చేసారని తెలిపారు రఘురామ కృష్ణారాజు అధికారాన్ని అడ్డుపెట్టుకొని చేస్తున్న దుర్మార్గలను మరచిపోమని తెలిపారు అతనికి దమ్ముంటే పది ఎకరాల పొలం కొని అందులో రామాలయం నిర్మాణం చేసి షెడ్యూల్ కులాలకు చెందిన వ్యక్తిని పూజారి గా నియమించాలని డిమాండ్ చేశారు బ్యాంకు లకు ఏగొట్టిన సుమారు రెండు వేల కోట్లు బకాయిలు తిరిగి చెల్లించి అప్పుడు మాత్రమే నీతి కబుర్లు చెప్పాలని పేర్కొన్నారు త్వరలోనే కార్యాచరణ ప్రకటించి ఉద్యమని చేపడతామని రవిప్రకాష్ తెలిపారు

# యుద్ధాల కంటే రోడ్డు ప్రమాదాలే ప్రమాదకరం










## బాధ్యతాయుత డ్రైవింగ్‌తోనే నివారణ అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ఐపిఎస్

## ' 4వ రోజు ఘనంగా- రోడ్డు భద్రతపై జిల్లావ్యాప్తంగా అవగాహన జోరు

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

సురక్షిత ప్రయాణానికి అదనపు డీజీపీ పిలుపుతెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా, జిల్లా ఎస్పీ ఎం. రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన ' లో టి జి ఎస్ పి బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, ఏప్రిల్ 13 నుండి 18 వరకు జిల్లావ్యాప్తంగా ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, రాంగ్ రూట్ డ్రైవింగ్ మరియు సిగ్నల్ ఉల్లంఘనల వల్ల జరుగుతున్న ఘోర ప్రమాదాలను, జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్‌ల వద్ద తీసుకుంటున్న నివారణ చర్యలను ఆయన పి పి టి ద్వారా ప్రజలకు కళ్ళకు కట్టినట్టు వివరించారు. ఈ చర్యల ఫలితంగా 2025లో రోడ్డు ప్రమాదాలు తగ్గుముఖం పట్టాయని వెల్లడించారు. నాలుగో రోజు కార్యక్రమంలో భాగంగా జిల్లా వ్యాప్తంగా అధికారులు, ప్రజలు హెల్మెట్, సీటు బెల్టులు ధరించి ఇతరులను ప్రోత్సహించారని తెలిపారు.

ఈ సందర్భంగా ముఖ్య అతిథి టి జి ఎస్ పి అడిషనల్ డిజిపి సంజయ్ కుమార్ జైన్ మాట్లాడుతూ దేశంలో యుద్ధాల వల్ల జరుగుతున్న మరణాల కంటే రోడ్డు ప్రమాదాల కారణంగా సంభవిస్తున్న మరణాలే అత్యంత ఆందోళనకరంగా ఉన్నాయని టీజీఎస్పీ బెటాలియన్ల అదనపు డీజీపీ సంజయ్ కుమార్ జైన్, అన్నారు. జిల్లా ఎస్పీ యం . రాజేష్ చంద్ర ఆధ్వర్యంలో గాంధారిలో నిర్వహించిన 'అరైవ్ అలైవ్' రోడ్డు భద్రతా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గడిచిన కేవలం ఒకటిన్నర నెల కాలంలోనే దేశవ్యాప్తంగా సుమారు 20 వేల మంది రోడ్డు ప్రమాదాల్లో మరణించడం పట్ల ఆయన తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. పోలీసు శాఖ కఠినమైన ఎన్‌ఫోర్స్‌మెంట్ నిర్వహిస్తున్నప్పటికీ, ప్రతి పౌరుడు బాధ్యతగా వ్యవహరించినప్పుడే రోడ్డు ప్రమాదాలను సంపూర్ణంగా అరికట్టడం సాధ్యమవుతుందని ఆయన పిలుపునిచ్చారు. జిల్లాలో ఎస్పీ అమలు చేస్తున్న ఆపరేషన్ కవాచ్, కిడ్స్ విత్ ఖాకీ మరియు అరైవ్ అలైవ్ వంటి వినూత్న కార్యక్రమాలను, అలాగే ప్రజల ఆరోగ్యం కోసం ఏర్పాటు చేసిన ఐ క్యాంప్‌ను ఆయన ప్రత్యేకంగా అభినందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని అదనపు డీజీపీ ప్రారంభించారు. స్వయంగా తానే కంటి పరీక్షలు చేయించుకుని ప్రజలందరికీ ఆదర్శంగా నిలిచారు. ఈ శిబిరంలో మొత్తం 276 మందికి నిపుణులైన వైద్యులచే కంటి పరీక్షలు నిర్వహించగా, అవసరమైన 39 మందికి ఉచితంగా కళ్లజోళ్లు మరియు మందులను పంపిణీ చేశారు. రహదారి భద్రతపై అవగాహనతో పాటు ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ (అడ్మిన్) కె. నరసింహ రెడ్డి, ఎల్లారెడ్డి డీఎస్పీ ఎస్. శ్రీనివాస్ రావు, సదాశివనగర్ సిఐ సంతోష్ కుమార్, ఎల్లారెడ్డి సిఐ రాజారెడ్డి, గాంధారి ఎస్ఐలు, ఎంఆర్ఓ, గాంధారి సర్పంచ్ రేణుక సంజీవ్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, పోలీస్ సిబ్బంది, ఆటో డ్రైవర్లు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

# గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**



అగ్నిమాపక శాఖ ఆధ్వర్యంలో గృహ అగ్నిప్రమాదాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం [illegible] నిర్వహించబడింది. జిల్లా అగ్నిమాపక అధికారి ఆర్. సిద్ధాకర్ , ఇన్‌చార్జ్ స్టేషన్ ఫైర్ ఆఫీసర్ ఆర్. రవీందర్ రెడ్డి,అగ్నిమాపక సిబ్బంది కలిసి ఎన్‌జీఓస్ కాలనీని సందర్శించి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ కార్యక్రమానికి మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఇందు ప్రియా [illegible] హాజరయ్యారు. గృహ అగ్నిప్రమాదాల నివారణ, వాటిని సమర్థంగా ఎదుర్కొనే విధానాలపై అవగాహన కల్పించబడింది. ముఖ్యంగా ఎల్పీజీ గ్యాస్ వంట గది అగ్నిప్రమాదాలు నూనెతో సంభవించే అగ్నిప్రమాదాలపై ప్రత్యేకంగా వివరించారు."స్టాప్, డ్రాప్ అండ్ రోల్" పద్ధతి, చిన్న అగ్నిప్రమాదాలను నియంత్రించేందుకు బ్లాంకెట్ ఉపయోగించే విధానం వంటి భద్రతా చర్యలను ప్రదర్శించారు. అలాగే ఎల్పీజీ సిలిండర్లను సురక్షితంగా వినియోగించే విధానం, అగ్నిప్రమాదాల సమయంలో తీసుకోవాల్సిన తక్షణ చర్యలపై ప్రాయోగిక సూచనలు అందించారు.కాలనీ నివాసులు చురుకుగా పాల్గొని అగ్నిమాపక శాఖ చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అభినందించారు.అదేవిధంగా ఫైర్ సర్వీస్ వీక్ 2026 సందర్భంగా జిల్లాలోని ఇతర ఫైర్ స్టేషన్ల అధికారులు సిబ్బంది తమ తమ పరిధిలో కూడా ఇలాంటి అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని జిల్లా అగ్నిమాపక అధికారి సుధాకర్ తెలిపారు.

# 99 రోజుల ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక

**నీలగిరి వార్త:**

కోదాడ మండల కేంద్రంలోని రైతు వేదికలో మండల సభను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ముందుగా రాష్ట్ర గీతాన్ని ఆలపించి, ముఖ్యమంత్రి సందేశాన్ని వినిపించారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును క్షుణ్ణంగా వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతుబుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా నూతన పథకాలైన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు అలాగే పెండింగ్ ఫైల్స్ క్లియరెన్స్, గ్రామాలలో పాశుద్ధ్య పనులు చేపట్టడం. ఈ నేపథ్యంలో వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం వల్ల తమ సమస్యలు పరిష్కార మవుతు న్నాయని సంతోషాన్ని పంచుకున్నారు. ఈ నేపథ్యంలో ప్రజల సమస్యలను జిల్లా కలెక్టర్ ప్రత్యక్షంగా అడిగి తెలుసుకున్నారు.అనంతరం మండల ప్రజలను ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రతి సంక్షేమ పథకాన్ని ప్రతీ గడపకి అందించేందుకు జిల్లా యంత్రాంగం కృషి చేస్తుందన్నారు. మండల సభలో ప్రజలు తమ సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకురాగా, వాటిని సంబంధిత శాఖల అధికారులు నమోదు చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవోసూర్యనారాయణ, తహసిల్దార్ వాజిద్ అలీ, ఎంపీడీవో హుస్సేన్, ఏ ఈ హౌసింగ్ జేఎస్ఎన్ మూర్తి, ఎంపిఓ రాంబాబు, ఏవో రజని గ్రామపంచాయతీ సెక్రెటరీ సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు మండల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# అడవుల రక్షణ - జంతువుల విశిష్టత

కొవ్వూరు నీలగిరి వార్తా ప్రతినిధి

## - మాంటిస్సోరి విద్యార్థుల వినూత్న ప్రదర్శన

తాళ్లపూడి పర్యావరణ పరిరక్షణ మరియు అంతరించిపోతున్న వన్యప్రాణులపై అవగాహన కల్పిస్తూ తాళ్లపూడి గ్రామంలోని మాంటిస్సోరి హైస్కూల్ విద్యార్థులు చేపట్టిన ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. పాఠశాల ప్రాంగణంలో ఎల్కేజీ , యూకేజీ విద్యార్థులు వివిధ అడవి జంతువుల వేషధారణలో అలరించారు.?చిన్నారులు పులులు, సింహాలు, ఏనుగులు మరియు ఇతర అడవి జంతువుల వేషాలు ధరించి, అడవుల్లో జంతువుల జీవనశైలిని మరియు వాటి ప్రాధాన్యతను కళ్ళకు కట్టినట్లు ప్రదర్శించారు. పర్యావరణ సమతుల్యతలో అడవుల పాత్ర ఎంత కీలకమో చిన్నారులు తమ ప్రదర్శన ద్వారా చాటిచెప్పారు.
?ఈ కార్యక్రమంలో పాల్గొన్న కళాశాల డైరెక్టర్ వి.వి. అనిస్ మాట్లాడుతూ.. విద్యార్థులు చేపట్టిన ఈ కార్యక్రమం సమాజానికి ఎంతో ఉపయోగపడుతుందని కొనియాడారు.
? అంతరించిపోతున్న అడవులను, మూగజీవాలను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉంది. పర్యావరణ మార్పుల వల్ల కలిగే నష్టాలను అరికట్టాలంటే వన్యప్రాణుల విశిష్టతను ప్రజలు గ్రహించాలి. ఇంతటి చక్కని సందేశాత్మక కార్యక్రమాన్ని రూపొందించిన ఉపాధ్యాయులను డైరెక్టర్ అనీష్ ప్రత్యేకంగా అభినందించారు.?చిన్న వయసులోనే విద్యార్థులకు ప్రకృతి పట్ల మక్కువ కలిగించడం అభినందనీయం.?తమ పిల్లలు అద్భుతమైన వేషధారణతో సందేశాన్ని ఇవ్వడం చూసి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం కేవలం చదువుకే పరిమితం కాకుండా, ఇలాంటి సామాజిక అవగాహన కార్యక్రమాలు చేపట్టడం పట్ల వారు సంతృప్తి వ్యక్తం చేశారు.



# అగ్ని ప్రమాదాల నివారణకు అప్రమత్తత అవసరం

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు : అగ్నిమాపక వారోత్సవాలు సందర్భంగా మూడవరోజు కొవ్వూరు పట్టణంలో గౌతమి నగర్ సత్యవతి నగర్ లో పలు అపార్ట్మెంట్స్ లో ఉన్న ప్రజలకు అగ్ని ప్రమాదాలు ఏ విధంగా ఎదుర్కోవాలని అంశాలపై కొవ్వూరు ఫైర్ ఆఫీసర్ వేణు ఆధ్వర్యంలో ఫైర్ సిబ్బంది తో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఇంట్లో గ్యాస్ సిలిండర్ తెచ్చిన వెంటనే రెగ్యులేటర్ దగ్గర నీళ్లు పోసి బుడగలు వస్తుంటే గ్యాస్ లీక్ అయినట్టనే దీన్ని గ్యాస్ ఏజెన్సీ కి తెలియజేసి చేసి సరి చేసుకోవాలని వంటింట్లో గాలి బయటికి వెళ్లే లాగా ఎప్పటికప్పుడు కిటికీలు తెరిచి ఉంచాలని చెడిపోయిన గ్యాస్ ట్యూబ్ వాడకూడదని రెండు సంవత్సరాలకు ఒకసారి కొత్త ట్యూబ్ఏర్పాటు చేసుకోవాలని గ్యాస్ బండ వద్ద మంటలు వస్తే సి ఓ 2 ను అగ్నిమాపక యంత్రం ఉపయోగించాలని ప్రతి ఒక్కరూ దీన్ని కనుగోలు చేసి వంటగదిలో ఉంచుకోవాలని అగ్ని ప్రమాదంలో జరిగినప్పుడు దీన్ని ఉపయోగించాలని గ్యాస్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు రెగ్యులేటర్ కట్టాలని మొదట గ్యాస్ ట్యూబ్ నుండి మంట వస్తే తడిగుడ్డతో ఆర్పాలని రెగ్యురేటర్ దగ్గర వస్తే బకిట్ తీసుకుని గట్టిగా మంట దగ్గర బకెట్ తో నొక్కాలని తర్వాత రెగ్యులేటర్ ఆపాలని వారం పది రోజులు ఇంటిని విడిచి వెళితే ఫ్రిజ్జు ఇన్వర్టర్ ఆఫ్ చేయాలని మరియు పలు ప్రమాదాలు జరిగినప్పుడు ఎటువంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఫైర్స్ సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు కొవ్వూరు రౌండ్ పార్క్ దగ్గర ప్రజలకు పాంప్లెంట్ పంచిపెట్టి వాల్ పోస్టర్ల ద్వారా అవగాహన కల్పించారు. గృహాలలో గ్యాస్ ప్రమాదాలపై అవగాహన కల్పించడం ద్వారా ఆస్తి ప్రాణనష్టాన్ని తగ్గించవచ్చని గ్యాస్ సిలిండర్ వాడకం అయిన తర్వాత రెగ్యులేటర్ వాలు ఆపేయడం వల్ల ప్రమాదాలు నివారించవచ్చని ఫైర్ అధికారులు తెలియజేశారు.





# మే 9న జాతీయ లోక్ అదాలత్

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి



కొవ్వూరు రాష్ట్ర న్యాయసేవా సంస్థ ల ఆదేశాలమేరకు మే 9 వ తేదీన కొవ్వూరు కోర్ట్ ల లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్లు సంస్థ చైర్ పర్సన్ మరియు 9వ జిల్లా జడ్జి ఎం. అనురాధ తెలిపారు. జాతీయ లోక్ ఆదాలత్ లో అన్ని రకాల రాజి పడదగ్గక్రిమినల్ కేసులు ఎక్సేంజ్ కేసులు భార్య భర్త ల మధ్య తాగదా కేసులు మనో వర్తి కేసులు గృహ హింస కేసులు మోటార్ వాహనప్రమాదకేసు లు బ్యాంకు బకాయి కేసులు చెక్ బౌన్స్ కేసులు అన్నీ రకాల సివిల్ కేసులు రాజీ చేసుకోవచ్చు నని చెప్పా రు. ప్రతి రోజు కోర్టు లో ప్రీ లోక్ అదాలత్ సిట్టింగ్స్ ద్వారాన్యాయ మూర్తులు కేసులు పరిష్కారి స్తూ న్నారు అని ఈ అవకాశన్ని కక్షి దారులు వినియో గి శీచు కోవాలని అన్నా రు.

# ప్రజా సమస్యల పరిష్కరించడమే జనతా వారధి లక్ష్యం పిక్కి నాగేంద్ర

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

కొవ్వూరు అధికార యంత్రాంగాన్ని సమన్వయపరిచి ప్రజా సమస్యలను పరిష్కరించడమే లక్ష్యంగా జనతా వారధి నిలుస్తుందని తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర అన్నారు కొవ్వూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు గురువారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక భారతీయ జనతా పార్టీ జనత వారధి కార్యక్రమాన్ని ప్రారంభించి ప్రజల నుండి వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా తూర్పుగోదావరి జిల్లా భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పిక్కి నాగేంద్ర మాట్లాడుతూ.. కొవ్వూరు డివిజన్ స్థాయిలో నిడదవోలు గోపాలపురం నియోజకవర్గాల పరిధిలో జనత వారధి కార్యక్రమాన్ని కొవ్వూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు గురువారం నిర్వహించడం జరిగిందని, ప్రజలు పలు సమస్యలపై వినతి పత్రాలు అందించడం జరిగిందన్నారు. ముఖ్యంగా టిడ్కో గృహాల బాధితులు, పుంత రోడ్ల నిర్మాణం, పంట పొలాల కాలువలు, వృద్ధాప్య వితంతు పెన్షన్లు, గ్రామాల్లోని రోడ్ల మరమ్మత్తులు, తదితర అంశాలపై వినతి పత్రాలు స్వీకరించడం జరిగిందన్నారు. తక్షణమే సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకువెళ్లి పరిష్కరించే దిశగా కృషి చేయడం జరుగుతుందన్నారు. ప్రజలకు అధికారులకు మధ్య వారధిగా పనిచేస్తూ ప్రజల సమస్యలను పరిష్కరించి బిజెపి జనతా వారధిగా ప్రజలకు మరింత చేరువగా పనిచేయడం జరుగుతుందన్నారు. మాజీ కాన్సిలర్ పిల్లలమర్రి మురళీకృష్ణ మాట్లాడుతూ.. జనతా వారధి కార్యక్రమంను ప్రజలందరూ ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను అన్నారు. కొవ్వూరు మునిసిపల్ కమిషనర్ 'కొవ్వూరు అభివృద్ధి కొరకు' సహకరించాలని



కోరారు. పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బోడపాటి ముత్యాలరావు మాట్లాడుతూ.. ప్రతి గురువారం కొవ్వూరు పట్టణంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయం నందు జనతా వారది కార్యక్రమంలో ప్రజలు వారి సమస్యలను వినతిపత్రం రూపంలో అందజేయాలని కోరారు.
ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ కొవ్వూరు పట్టణ అధ్యక్షులు చెరుకూరి సాయి రామకృష్ణంరాజు, కొవ్వూరు మండల బిజెపి అధ్యక్షులు దేగల సునీత, తురగా విజయభాస్కరరావు, బాధరాల ఉమామహేశ్వరరావు, ఆలపాటి రామకృష్ణ, పడాల సుబ్బారెడ్డి, గన్నమని విజయ భాస్కర్, గ్రంధి రాంబాబు, వివేకానంద తదితరులు పాల్గొన్నారు.

# ఘోర రోడ్డు ప్రమాదం





చిలకలడోన గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం,

అశోక్ లైలాండ్ వాహనం,సిమెంట్ లోడ్ ట్యాంకర్ వాహనం ఢీ 10 మంది మృతి...

ఈ ప్రమాదం పట్ల మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి,టిడిపి ఇంచార్జి ఎన్.రాఘవేంద్ర రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు...

మంత్రాలయం, ఏప్రిల్ 16 నీలగిరి వార్త

మంత్రాలయం మండల పరదిలో చిలకలడోన గ్రామంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.వివరాల్లోకి వెళితే చిక్మంగళూరు నుండి కుటుంబ సభ్యులతో కలిసి మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి దర్శనానికి వెళ్లే సమయంలో చిలకలడోన గ్రామ సమీపంలో ఓ్ఝ 46- 9745 అనే బొలెరో గూడ్స్ వాహనం సుమారు 21 మందితో కలిసి వెళ్తుండగా ఎదురుగా వస్తున్న ఓ్ఝ 32 ూౌ 1117 అనే సిమెంట్ లోడ్ ట్యాంకర్ వాహనంను వేగంగా గుద్దడంతో అక్కడికక్కడే ఐదు మంది చనిపోగా వెంటనే 108 అంబులెన్స్లో ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలిస్తుండగా ముగ్గురు చనిపోవడం జరిగిందని మొత్తం 10 మంది చనిపోయినట్లు సమాచారం. నలుగురు ఎమ్మిగనూరు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు, మిగతా తొమ్మిది మంది కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు సమాచారం రావడం జరిగింది.ఈ యాక్సిడెంట్ లో చనిపోయిన వారి వివరాలు కుమార్ ం/శీ శ్రీఫ్వ ఎల్లయ్య వయస్సు 50.సం దీపిక వీణ ష/శీ రాజేష్ వయసు 42 సం. సునీల్ ం/శీ కుమారు 40 సం. సునీల్ ం/శీ కుమార్ వయసు 40 సం. యశోద ష/శీ కుమార్ వయస్సు 60 సం. పొట్టమ్మ ష/శీ జగన్నాథప్ప వయసు 55 సం. లోకాక్షి. మీనాక్షి ష/శీ రంగ. బెల్లి ఱ/శీ దీపిక వీణ వయస్సు ఐదు సం. ఈ ప్రమాదం పట్ల మంత్రాలయం ఎమ్మెల్యే వై.బాలనాగి రెడ్డి,టిడిపి ఇంచార్జి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మృతుల కుటుంబాలకు సానుభూతి తెలిపారు.

# సచివాలయ ఉద్యోగుల సమస్యల పరిష్కరించాలి

కొవ్వూరు నీలగిరి వార్త ప్రతినిధి

తాళ్లపూడి సచివాలయ ఉద్యోగులతమన్యాయమైన కోర్కెలు సాధన కోసం
ఏప్రిల్ 19 న రాజమహేంద్రవరం లో జరుపనున్న రాష్ట్ర స్థాయి సభ ను జయప్రదం చేయాలని కోవ్వరు యూనిట్ సెక్రెటరీ పి.అమరావతి పిలుపు నిచ్చారు. రాష్ట్ర స్థాయి సభ విజయవంతం చేయాలని ప్రచారం లో భాగంగా ఆమె తాళ్లపూడి పి.ఎచ్.సి కి విచ్చేసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కామ్రేడ్ తాళ్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఎం.వెంకటేశ్వరావు మరియు సచివాలయ ఉద్యోగుల సంఘం కోర్ కమిటీ నాయకులు ప్రసాద్, సచివాలయ ఉద్యోగుల సంఘం నాయకులు పాల్గొన్నారు.



# ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం, రాష్ట్ర టీజిఈ జేఏసీ పిలుపు మేరకు నల్ల బ్యాడ్జీలు

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

## ఉపాధ్యాయ పండిత తెలంగాణ రాష్ట్ర విశ్రాంత విభాగం కన్వీనర్ జనపాల వెంకటయ్య



ఉద్యోగుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం మార్చ్ 2024 నుండి రిటైర్డ్ అయిన ఉద్యోగుల బకాయిల కోసం,17 వ తేదీన శు క్రవారం రోజున మధ్యాహ్నం 12: 30 నిమిషాలకు,భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలులి ధరించి ప్రతి మండల డివిజన్ , జిల్లా మరియు రాష్ట్ర కేంద్రాలలో నిరసన కార్యక్రమం నిర్వహించి, సంబధిత అధికారులకు మెమోరాండంను సమర్పించే కార్యక్రమం నిర్వహిస్తారు . వారు నిర్వహించే కార్యక్రమంలో మన రికగ్నైజ్డ్ పండిత పరిషత్తు - తెలంగాణ లోని రిటైర్డ్ ఉపాధ్యాయుల సమస్య కూడా ఉన్నందున (వాళ్లు) మండల డివిజన్, జిల్లా జెఏసి బాధ్యుల వివరములు సేకరించుకొని వారిని కలిసి వారి ప్రోగ్రాంలో మనశీదరము కూడా భాగస్వాములు కావాలని దానికి సంబంధించిన ఏర్పాటు చేసుకోవాలని కోరుతున్నాను ఈ కార్యక్రమంలో పాల్గొనే సందర్భంగా.. మన బ్యానర్ కూడా ఏర్పాటు చేసుకోవాలని, మన బ్యాడ్జీలు కూడా ధరించి , పాల్గొని అన్ని జిల్లాలలో కార్యక్రమాలు విజయవంతం అయ్యేటట్టు చేయగలరని మనవి అని తెలిపారు

# తెలంగాణ రాష్ట్రలో చంద్రబాబు పాలన నడుస్తుంది

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్ అన్నారు.

బీజేపీ ఎంపీ లు తెలంగాణ కు చేసింది గుండు సున్నా అని విమర్శలు చేశారు.



రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈనెల 20వ తేదీన జగిత్యాల జిల్లాలో జరిగే మాజీ సీఎం కేసీఆర్ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా నియోజకవర్గ ఇన్చార్జి చల్మెడ లక్ష్మీనరసింహారావుతో కలిసి కార్యకర్తలకు సూచనలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రాన్ని కొట్లాడి సాధించుకున్న తర్వాత బీఆర్ఎస్ ప్రభుత్వ హాయంలోనే రాష్ట్రాన్ని అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకువెళ్లారని గుర్తు చేశారు వేములవాడ నియోజకవర్గానికి కోట్ల రూపాయల నిధులు మంజూరు చేసింది అప్పటి బిఆర్ఎస్ ప్రభుత్వమేనని, కాంగ్రెస్ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మంత్రి పదవి కోసం అనేక ఆరాటాలు చేస్తున్నారని అన్నారు. స్థాయికి మించి మాటలు మాట్లాడుతున్నారని, వచ్చే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థులు భారీ మెజారిటీతో గెలుస్తారని అన్నారు.20వ తేదీన జరిగే జీవన్ రెడ్డి చేరిక సభకు పెద్ద సంఖ్యలో ప్రజలు కార్యకర్తలు తరలి రావాలని కోరారు ఇచ్చట బిఆర్ఎస్ రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవి వేములవాడ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి మాజీ మున్సిపల్ చైర్మన్ రామతీర్థం రాజు వెంగళ శ్రీకాంత్ విజయ్ మారం కుమార్ గోస్కుల రవి మ్యాకల ఎల్లయ్య పట్టణ కౌన్సిలర్ వాసాల లావణ్య శ్రీనివాస్ వేములవాడ నియోజకవర్గం బీఆర్ఎస్ అన్ని మండల అధ్యక్షులు బిఆర్ఎస్ సర్పంచ్లు ప్రజాప్రతినిధులు యూత్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

# మహిళా రిజర్వేషన్ బిల్లు పట్ల హర్షం

## మహిళా నేత దోనేపూడి రమాదేవి..

మియాపూర్ నీలగిరి వార్త .



చట్ట సభల్లో మహిళా రిజర్వేషన్ బిల్లు ఆమోదం కోసం పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు ఏర్పాటు చేయడం మంచి పరిణామము అని మియాపూర్ డివిజన్ కి చెందిన ప్రసాద్స్ ఫౌండేషన్ సంస్థ ప్రతినిధురాలు దోనేపూడి రమాదేవి తెలిపారు. ఉమ్మడి రాష్ట్రంలో అప్పటి ముఖ్యమంత్రి అన్న స్వర్గీయ నందమూరి తారక రామారావు మహిళలకు ఆస్తి లో సమాన హక్కులు కల్పించి, మహిళలు గౌరవంగా జీవించేలా చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు, అలాగే ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి మహిళాభివృద్ధి కోసం ఎంతో కృషి చేస్తున్నారని, మహాలక్ష్మి స్కీమ్,ఆరోగ్య లక్ష్మి స్కీమ్,ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ షిప్, మహాలక్ష్మి ఫైనాన్సియల్ అసిస్టెన్స్, ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన,షీ టీమ్స్, బాలామృతం, మెటర్నిటీ బెనిఫిట్ స్కీమ్, చీఫ్ మినిస్టర్ చైల్డ్ ప్రొటెక్షన్ స్కీమ్, ఉమెన్ ఎంటర్ప్రెన్యూర్ సపోర్ట్ స్కీమ్, లాంటి ఎన్నో పథకాలను ప్రవేశపెట్టి అమలు చేస్తున్నారని ఆమె తెలిపారు. అలాగే చట్ట సభల్లో మహిళలకు సముచిత స్థానం కల్పించడం వలన మరింత అభివృద్ధి చెందడానికి అవకాశం ఉంటుందని దోనేపూడి రమాదేవి తెలిపారు. రాబోయే మునిసిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా మహిళలకు ప్రాధాన్యత ఉంటుందని ఆమె తెలిపారు. స్థానిక సంస్థల ఎన్నికల నుంచి భారత పార్లమెంట్ వరకు అన్ని పార్టీలలో అలాగే అన్ని రంగాలలో మహిళల ప్రతిభ మనం చూస్తున్నామని ఆమె అన్నారు. మహిళా రిజర్వేషన్ బిల్లుకు అన్ని పార్టీల మద్దతు తప్పక ఉంటుందని ఆమె అన్నారు. పహల్గామ్ తీవ్ర దాడులకు వ్యతిరేకంగా ఆపరేషన్ సింధూర్ లో ఇండియన్ ఆర్మీ కలనల్ సోఫియా క్యురేషి, ఇండియన్ ఎయిర్ఫోర్స్ వింగ్ కమాండర్ వ్యోమిక సింగ్ లాంటి మహిళా ఆఫీసర్స్ పోరాట పటిమ, ధైర్య సాహసాలు చూసేము. అవకాశం వస్తే మహిళలు కూడా బ్రహ్మాండం గా వారి వారి రంగాలలో రాణిస్తారు అని దోనేపూడి రమాదేవి తెలిపారు. దేశం లోని అన్ని రాజకీయ పార్టీలు మహిళా బిల్లు కి మద్దతు తెలపాలని ఆమె ఈ సందర్భంగా పిలుపునిచ్చారు.

# కొండాపూర్ వాటర్ వర్క్స్ ఇన్స్పెక్టర్ గుండ్ల శంకర్ కు దళితరత్న అవార్డు..

శేరిలింగంపల్లి నీలగిరి వార్త .

. ఈ నెల 14 వ తేదీన రవీంద్ర భారతి లోడాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ చైర్మన్ లు కో చైర్మెన్ ల ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి రోజున కొండాపూర్ వాటర్ వర్క్స్ లో వర్క్ ఇన్స్పెక్టర్ గా పని చేస్తున్న ఉద్యోగి గుండ్ల శంకర్ కు దళితరత్న అవార్డు పురస్కారం ను అందుకున్నారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల కమిటీ కో చైర్మెన్ లు దొమ్మాటి సుదర్శన్ బాబు, అల్లి బిల్లీ మహేందర్ లు గుండ్ల శంకర్ అందించిన విశిష్ట సేవలను కొనియాడుతూ శాలువా తో సత్కరించి శుభాకాంక్షలు తెలిపి వారికి మెమెంటోను అందజేశారు. చేస్తున్న వృత్తిలో లో కూడా సేవాభావం తో పని చేస్తున్న శంకర్ ను పలువురు ప్రముఖులు ప్రశంసలతో అభినందించారు. ఈ కార్యక్రమంలో మాలమహానాడు రాష్ట్ర నాయకులు జి. చెన్నయ్య పాల్గొని అభినందనలు, శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుండ్ల శంకర్ మాట్లాడుతూ నేను విధులు నిర్వహిస్తున్న వాటర్ వర్క్స్ లో కూడా ప్రజలకి అతిముఖ్యం అయిన నీటిసరఫరా లో కూడా సేవాభావంతో పనిచేశానని దానికి ఈ దళితరత్న అవార్డు పురస్కారం ను అందించిన డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్, డాక్టర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాల నిర్వహణ కమిటీ పెద్దలకి, నా వృత్తిలో నాకు ఈ అవార్డు పురస్కారం రావడానికి సహకారం అందించిన వాటర్ వర్క్స్ అధికారులకి, సిబ్బంది ఈ సందర్భంగా హృదయ పూర్వక ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అని తెలిపారు.



# మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కి మద్దతుగా నారిశక్తి వందన్ పాదయాత్ర .

శేరిలింగంపల్లి నీలగిరి వార్త..

కొన్ని ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలతో సరిపెట్టి , ఓట్లకోసం మాత్రమే పార్టీలు వాడుకుంటుంటే, అమలు చేయడానికి ధైర్యం చూపిన ఏకైక నాయకుడు ప్రధాని నరేంద్ర మోదీ అని, ఏకైక ప్రభుత్వం భారతీయ జనతా పార్టీ అని.బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు అన్నారు. మహిళలను గౌరవించే దేశమే అభివృద్ధి చెందుతుందనీ, మహిళా సాధికారత కోసం ఎన్నో చేసిన బీజేపీ కేంద్ర ప్రభుత్వం,మరో అధ్యాయానికి నాంది పలుకుతూ చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల కల్పిస్తూ బిల్లు ప్రవేశ పెట్టడం.మహిళా లోకానికి మన దేశం ఇస్తున్న అరుదైన గౌరవమని. బీజేపీ రాష్ట్ర మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి అన్నారు. మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్లు, ఇది కేవలం ఒక చట్టం కాదు, కోట్లాది ఆడబిడ్డల ఆశలు, ఆకాంక్షలకు రూపం, నారీ శక్తి వందన్ అధినియం భారత రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది అని బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ అన్నారు. బీజేపీ కేంద్ర ప్రభుత్వం మహిళలకు చట్టసభల్లో 33 శాతం రిజర్వేషన్ల బిల్లును పార్లమెంట్ లో ప్రవేశపెడుతున్న నేపథ్యంలో మన ప్రధాని నరేంద్ర మోదీ కి, బీజేపీ కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలుపుతూ చందానగర్ డివిజన్ మున్సిపల్ కార్యాలయం వద్ద అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి బి.హెచ్.ఈ.ఎల్ చౌరస్తా వరకు నిర్వహించిన నారిశక్తి వందన్ పాదయాత్ర లో బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు, బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు శిల్పా రెడ్డి, జిల్లా అధ్యక్షులు వనిపల్లి శ్రీనివాస్ రెడ్డి మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ మహిళా మోర్చా నాయకురాళ్లు, కార్యకర్తలు నాయకులు, కార్యకర్తలు, అభిమానులతో కలిసి బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంచార్జి రవికుమార్ యాదవ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారీశక్తిని గౌరవించే దేశమే నిజంగా అభివృద్ధి చెందుతుందని, కొన్ని ఏళ్లుగా మహిళా రిజర్వేషన్ గురించి మాటలు మాత్రమే వినిపించాయని,,ఇది కేవలం ఒక చట్టం కాదని , కోట్లాది ఆడబిడ్డల ఆశలు, ఆకాంక్షలకు రూపమని, నారీ శక్తి వందన్ అధినియం భారత దేశ రాజకీయాల్లో ఒక కొత్త యుగానికి నాంది అని అన్నారు, ఇప్పటివరకు పార్లమెంట్‌లో మహిళల ప్రాతినిధ్యం సుమారు 14 శాతం మాత్రమే ఉండేదని, 2029 లోక్‌సభ ఎన్నికల నాటికి 33 శాతం రిజర్వేషన్ అమలు చేయాలని స్పష్టమైన టైమ్‌లైన్ ఇచ్చిన ప్రభుత్వం ప్రప్రథమంగా ఇదేనన్నారు, ఈ బిల్లు ద్వారా లోక్‌సభ సీట్ల సంఖ్య పెంచి దాదాపు 273 సీట్లు మహిళలకు కేటాయించేలా భారీ రిఫార్మ్ చేస్తున్నారని, ఎస్ సి,ఎస్ టి మహిళలకు



కూడా రిజర్వేషన్ లో వాటా ఉండేలా ఈ చట్టం రూపుదిద్దుకుంటోందని అన్నారు. ఈ రిజర్వేషన్ 15 సంవత్సరాల పాటు అమలులో ఉంటుందని, అంటే ఇది తాత్కాలిక రాజకీయ నిర్ణయం కాదనీ, దీర్ఘకాలిక దిశ అని తెలిపారు, దేశవ్యాప్తంగా మహిళల రాజకీయ భాగస్వామ్యం పెరగడం వల్ల పాలనలో క్వాలిటీ, పారదర్శకత పెరుగుతుందన్నారు, మహిళలు నిర్ణయాల్లో భాగమైతే కుటుంబం, సమాజం, దేశం మూడు స్థాయిల్లో అభివృద్ధి జరుగుతుందన్నారు, ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా మూడు రంగాల్లో మహిళలను శక్తివంతం చేయడం ద్వారానే వికసిత్ భారత్ లక్ష్యం సాధ్యమని , ఇప్పుడు దేశవ్యాప్తంగా జనగణన, నియోజకవర్గాల పునర్విభజన తర్వాత పూర్తి స్థాయిలో రిజర్వేషన్ అమలు అవుతుందని, ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో మహిళలకు నిజమైన, గౌరవప్రదమైన అధికారాన్ని అందిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, తాజా మాజీ కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి, సీనియర్ నాయకులు కసిరెడ్డి భాస్కర్ రెడ్డి, బుచ్చిరెడ్డి ,శ్రీనివాసరెడ్డి, ప్రభాకర్ యాదవ్,, రవీందర్రావు, వసంత్ యాదవ్, కాంటెస్టేడ్ కార్పొరేటర్ సింధు రెడ్డి, పద్మ, రాధాకృష్ణ యాదవ్ ,అనిల్ గౌడ్, లలిత రెడ్డి, మాణిక్ రావు, విజయలక్ష్మి, కాంచన కృష్ణ, గోవర్ధన్ గౌడ్, ఆకుల లక్ష్మణ్ , జితేందర్ మహేష్ యాదవ్, గణేష్, ముదిరాజ్ శ్రీను, రాము తదితరులు పాల్గొన్నారు4

# ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందేలా చూడాలి...!!

### నకిలీ విత్తనాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలి

### మండల ప్రత్యేకధికారి రాజారత్నం.

### నవాబుపేటలో ప్రజా పాలనా 99 రోజుల సందర్భంగా మండల స్థాయి సమావేశం

నీలగిరి వార్త వికారాబాద్ జిల్లా ప్రతినిధి

నవాబుపేట్ మండలం

ప్రజా పాలనా 99 రోజుల కార్యక్రమంలో భాగంగా నవాబుపేట మండలంలో ప్రత్యేక అధికారి రాజారత్నం అధ్యక్షతన మండల స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో వివిధ శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు .సమావేశంలో ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాల అమలు పరిస్థితిపై ప్రత్యేక అధికారి సమీక్ష నిర్వహించారు. ప్రతి శాఖ అధికారి తమ పరిధిలో చేపట్టిన కార్యక్రమాల పురోగతిని వివరించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు నిజమైన లబ్ధిదారులకు చేరేలా కృషి చేయాలని రాజారత్నం ఆదేశించారు. ప్రజల సమస్యలను తక్షణమే పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని, ఎలాంటి నిర్లక్ష్యం సహించబోమని హెచ్చరించారు. గ్రామ స్థాయిలో అభివృద్ధి పనులు వేగవంతం చేయాలని సూచించారు. అదేవిదంగా గ్రామ ప్రజలకు అందుతున్న సంక్షేమ పథకాలు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు పెన్షన్స్ వంటి కార్యక్రమాలను గురించి తెలిపారు. ఈ సందర్బంగా సర్పంచులు మాట్లాడుతూ గ్రామాలలో మిషన్ భగీరథ,విద్యుత్,సమస్యలపై అధికారులకు తెలియజేశారు. అలాగే రైతులకు నకిలీ విత్తనాల వలన రైతులకు తీవ్ర నష్టం జరుగుతుందని వాటిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా అధికారులు ప్రజలతో సమన్వయం పెంచుకుని, పారదర్శకంగా విధులు నిర్వహించాలని రాజారత్నం తెలిపారు. సమావేశంలో మండలంలోని అభివృద్ధి కార్యక్రమాలపై చర్చించడంతో పాటు,రాబోయే రోజుల్లో చేపట్టాల్సిన చర్యలపై ప్రణాళిక రూపొందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ అనురాధ, డిప్యూటీ ఎమ్మార్వో నవీన్ కుమార్, ఎంపీఓ విజయ్ కుమార్, మండల వ్యవసాయ అధికారి జ్యోతి,ఎంఈఓ అబ్దుల్ రహేమాన్, ఏపిఓ లక్ష్మీదేవి, మండల వైద్యాధికారి డాక్టర్ రోహిత్, హౌసింగ్ ఏఈఎండి సొమ్రాని,వివిధ శాఖల అధికారులు,స్థానిక సర్పంచ్ నర్సింహా రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్ లు ఉపసర్పంచ్ లు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# ప్రజలకు సక్రమమైన మంచినీరు, మురుగునీటి రహిత వాతావరణాన్ని అందించేలా చర్యలు చేపట్టాలి

### బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :



పేట్ బషీరాబాద్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని డివిజన్లో, బస్తీలలో చేపడుతున్న భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి పైప్ లైన్ కనెక్షన్ల నిర్మాణము, పైప్ లైన్ మరమ్మతు పనులపై బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ జలమండలి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... సుమారు 2.04 కోట్ల రూపాయలతో నూతనంగా చేపట్టనున్న భూగర్భ డ్రైనేజీ, తాగునీటి సరఫరా పైప్లైన్ పనులను త్వరగా ప్రారంభించి, పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని డివిజన్లలోని కాలనీలు, బస్తీలలో మౌలిక వసతుల కల్పనలో భాగంగా ఇప్పటికే చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని, రోజురోజుకు పెరుగుతున్న జనాభా వెలుస్తున్న కాలనీలలో భూగర్భ డ్రైనేజీ, త్రాగునీటి సరఫరా పనులను ప్రాధాన్యత క్రమంలో చేపట్టేందుకు ప్రణాళికలు రచించి నూతన పనులను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అదేవిధంగా ప్రజలకు స్వచ్ఛమైన త్రాగునీరు అందించే దిశగా ప్రజల అవసరాలకు అనుగుణంగా అవసరమైన చోట రిజర్వాయర్లను నిర్మించి భవిష్యత్తు అవసరాలకు సరిపోయే విధంగా త్రాగునీటిని అందించే వైపుగా చర్యలు తీసుకోవాలన్నారు. వేసవి కాలాన్ని దృష్టిలో ఉంచుకొని నేటి ఎద్దడి కలగకుండా అధికారులు ప్రజలకు నీటిని సరఫరా చేసేలా చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో జిఎంలు మాధవి, పరిమళ, వివిధ సెక్షన్ల డీజీఎంలు, మేనేజర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 20 దరువు జాతరను విజయవంతం చేయండి

### మంత్రి జూపల్లి కృష్ణారావు

నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :

దరువు తెలంగాణ సాంస్కృతిక చైతన్య వేదిక ఏర్పడి నేటికీ 25 సంవత్సరాలు కావస్తున్న సందర్భంగా ఈనెల 20 తారీఖున రవీంద్రబారతి లో జరిగే దరువు జాతరను వేలాదిగా కళాకారులు తరలివచ్చి విజయవంతం చేయవలసిందిగా టూరిజం మరియు భాషా సాంస్కృతిక శాఖ ఎక్సైజ్ శాఖ మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావు పిలుపునిచ్చారు.

సెక్రటేరియట్ లోని తన ఛాంబర్ లో దరువు కరపత్రాన్ని విడుదల చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో దరువు వ్యవస్థాపకులు దరువు ఎల్లన్న దరువు రాష్ట్ర అధ్యక్షులు దరువు అంజన్న సాంస్కృతిక శాఖ సలహా మండలి సభ్యులు కాజా పాషా తదితరులు పాల్గొన్నారు.



# కలకోవ గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ప్రారంభించిన గ్రామసర్పంచ్

"ఎండాకాలంలో బాటసారుల దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం"

గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 16**

మునగాల:మండలపరిధిలో కలకోవ గ్రామంలో గ్రామ పంచాయతీఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ విగ్రహం వద్ద సర్పంచ్ మండవ వెంకటాద్రి రూబెన్ కట్ చేసి చలివేంద్రాన్నిప్రారంభించారు, ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, వేసవి ఎండలు తీవ్ర రూపం దాల్చడంతో బాటసారిలకు దాహార్తిని తీర్చేందుకు,తాగునీటి కోసం ప్రజలు ఇబ్బందులు పడకుండా, ఉండేందుకే ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేశామని, వేసవికాలంలో ఉష్ణోగ్రత రోజురోజుకు ఎక్కువగా పెరుగుతుందని,ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని, ముఖ్యంగా బహిరంగ ప్రదేశాల్లో పనిచేసేవారు,ఎక్కువ నేను తాగాలని,తలపై గుడ్డ లేదా టోపి, దరించాలని, చలివేంద్రాల ద్వారా ప్రజలకు తాగునీరు సౌకర్యం కల్పించాలని ఆలోచనతో ఈకార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని ప్రజలందరూ చలివేంద్రాన్ని ఈతాగునీరుని, ఉపయోగించుకోవాలని కోరారు, ఈకార్యక్రమంలో గ్రామసర్పంచ్ మండవ వెంకటాద్రి,ఉపసర్పంచ్ అమరగాని వీరభద్రం గౌడ్, గ్రామపంచాయతీ కార్యదర్శి దొంగరి సైదులు, మాజీసర్పంచ్ సిర్ర శ్రీనివాస్,ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాతకోట్ల నాగరాజు, వార్డుసభ్యులు తిప్పని నవ్య,మామిడి నాగేంద్రబాబు, చిర్రా వెంకటేశ్వర్లు ,మండవ చంద్రమ్మ, హైస్కూల్ ఆదర్శ పాఠశాల చైర్మన్ పనస లక్ష్మి శంకర్, సొసైటీ మాజీ డైరెక్టర్ కందిబండ శ్రీనివాస్, గ్రామపెద్దలు గన్న వెంకటేశ్వరరావు,కాసాని ముత్తయ్య, బందు శ్రీను, బుర్రి నాగేశ్వరరావు, గుండు సైదులు, నిమ్మ వెంకటేశ్వర్లు,ముదిగొండ





వీరభద్రం, సురభి రమేష్, తదితరులుపాల్గొన్నారు.

# దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రి వద్ద వీల్స్ అండ్ మీల్స్

**దేవరకొండ నీలగిరి వార్త**

కానీ పెంచి పెద్ద చేసిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోలేమని దేవరకొండ లయన్స్ క్లబ్ ఆఫ్ మిత్ర ప్రెసిడెంట్ ఇడం రాములు అన్నారు గురువారం వారి తల్లిదండ్రులైన ఇడం చంద్రమ్మ సత్యనారాయణ వర్ధంతిని పురస్కరించుకొని దేవరకొండ లోని ప్రాంతీయ ప్రభుత్వ ఆసుపత్రి వద్ద 250 మంది ఆసుపత్రిలో ఇన్ పేషెంట్ ఔట్ పేషెంట్స్ కు వీల్స్ అండ్ మీల్స్ కిచిడీని పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతించిన వారి జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ వారి ఆత్మకు శాంతి చేకూరాలని ఇలాంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి మాకం చంద్రమౌళి, కోశాధికారి చిలుకూరి వెంకటేశ్వర్లు, జెడ్ సి వనం శ్రీనివాస్ , లయన్స్ డాక్టర్ పి. జె .సామ్సన్ చేపూరి భీష్మ చారి, చిలుకూరి కాశీనాథ్ ,చేరుపల్లి ఎల్లయ్య లు ఉన్నారు.




# దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో (దస్త్రం )పూజ

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ ఎల్ఐసి కార్యాలయంలో నూతన వ్యాపార శుభారంభాన్ని కొనసాగించడానికి బుధవారం ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ కార్యాలయ ఉద్యోగులు ఏజెంట్లతో కలిసి నూతన వ్యాపారం లక్ష్మీ గణపతి పూజ శాస్త్రోహితంగా వేద పండితుల మంత్రోచ్ఛరణలతో ఘనంగా నిర్వహించారు. మొదటగా గుమ్మడికాయను కొట్టి కార్యాలయానికి ప్రవేశించి లక్ష్మీదేవి పూజను కొనసాగించారు రాబోవు 2026 27 సంవత్సరానికి గాను మరింత వ్యాపార అభివృద్ధి దిగ్విజయంగా శుభారంభంగా కొనసాగాలని లక్ష్మీదేవిని వేడుకున్నారు. అనంతరం ఎల్ఐసి ఉద్యోగులు ఏజెంట్లతో పూజలు నిర్వహించి దస్త్రాలను సమర్పించి వారి వారి కోరికలు నెరవేరాలని ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్ తెలిపారు. అనంతరం తీర్థప్రసాదాలను అందించారు . ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎల్ఐసి సీనియర్ బ్రాంచ్ మేనేజర్ ఎస్. రాము చౌహాన్, ఏబీఎమ్. సిహెచ్ విజయరాజు, క్లాస్ వన్ ఆఫీసర్స్ ( ఏవో )అలివేలు,( ఏ ఏ ఓ) లక్ష్మీ అపర్ణ,( ఏ ఏ ఓ) శైలజ, క్లాస్ టు ఎంప్లాయిస్ పి. శంకర్, వి. లిమ్యా, క్లాస్ త్రీ ఎంప్లాయిస్ అధ్యక్షులు జే. ఆంజనేయులు, ఆర్ .నరేందర్, లియాఫీ నాయకులు గాజుల రాజేష్, బుడిగ వెంకటయ్య ముదిరాజ్, ఎల్లయ్య ,బద్దెల సత్యనారాయణ, డివిజన్ లీడర్స్ గులాం పాషా జి వెంకటేశ్వర్లు అలపాటి లక్ష్మయ్య, పల్స శంకరయ్య, కె .పాండు, రంగారెడ్డి ,మల్లేష్ ,పంగ వెంకటయ్య, నోముల రాములు ,రామలింగం, జగన్మోహన్ ,పూల్ సింగ్, కోర్ర దేవ్ సింగ్, బ్రియాజ్ నాయకులు కాయితి బుచ్చిరెడ్డి, బెజవాడ శేఖర్ , చిత్తనూరి రంగయ్య,ఏఓఐ నాయకులు కే .రమణ, పర్వత రెడ్డి, చంద్రవంక చినరాములు, చిత్రాల శ్రీను (వనం) వెంకటనారాయణ ,తదితరులు పాల్గొన్నారు.



# ఆత్మహత్యకు పాల్పడిన దళిత మహిళ కోట సునీత,కు న్యాయం చేయాలి మెరుగైన వైద్యం అందించాలి సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కామ్రేడ్ ములకలపల్లి రాములు డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 16**

మునగాల: మునగాల మండలం తాడువాయి గ్రామానికి చెందిన దళిత మహిళ కోట సునీత గురువారం ఈరోజు మండల కేంద్రంలో ప్రజా పాలన సభలో ఆత్మహత్యకు పాల్పట్టు దురదృష్టకరమని వెంటనే బాధ్యత దళిత మహిళలకు న్యాయం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మునగాల మాజీ ఎంపీపీ ములకలపల్లిరాములు డిమాండ్ ఆయన కోదాడ ప్రభుత్వ ఆసుపత్రిలో ఈరోజు కోటా సునీతతో పాటు పురుగుల మందు చిలికి కళ్ళల్లో పడిన మరో ఇద్దరు బాధితులైన కలకోవా గ్రామానికి చెందిన ఈ బి కే, పనస లక్ష్మయ్య మరియు న్యూస్ రిపోర్టర్, పాతకోట్ల నాగరాజు, లను ఆయన పరామర్శించి అనంతరం కలెక్టర్ గారితో మాట్లాడి బాధిత దళిత మహిళలకు న్యాయం చేయాలని కలెక్టర్ గారిని కోరగా వెంటనే స్పందించి ఆమెకు న్యాయం చేస్తానని మెరుగైన వైద్యం అందిస్తామనిహామీ ఇచ్చారని వారు తెలిపారు గత ఆరు మాసాల క్రితం జరిగిన ప్రజా పాలన సభలో ఆమెకి ఇల్లు మంజూరు అయినట్టు ప్రజా పాలన గ్రామసభలో లిస్టులో పేరు చదివి వినిపించటంతో ఆమె ఉన్నటువంటి ఇల్లును కూల్చుకొని కొత్త ఇంటి నిర్మాణానికి బిల్లు చెల్లించాలని అడగగా నీకు 2008లో ఇందిరమ్మ గృహం వచ్చింది కాబట్టి నిరాకరించడంతో ఆమె నాకు 2008లో బిల్లు రాలేదు ఇంటి నిర్మాణమే జరగలేదు ఇది తప్పుడు పద్ధతులో అధికారుల నిర్లక్ష్యంగా వలన ఇది జరిగిందని బాధిత మహిళ పదేపదే అధికారులకు విన్నవించుకున్న గత ఆరు మాసాలు నుంచి లెక్క చేయని కారణంగా మనస్థాపానికి గురైన కోటా సునీత ఈరోజు మునగాల మండల కేంద్రంలో జరుగుతున్న ప్రజా పాలన సభలో అధికారుల సమక్షంలో ఆమె పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం జరిగింది వారు తెలిపారు 2008లో ఆమె పేరు ఎలా బిల్లు డ్రా అయ్యిందో సమగ్రమైన విచారణ జరపాలని రాములు డిమాండ్ చేశారు అట్లాగే బాధితులకు మెరుగైన వైద్యం అందించాలని వారి కుటుంబానికి తక్షణ సాయం అందించాలని రాములు డిమాండ్ చేశారు 2008లో జరిగిన తప్పిదాలను సరిచేసి అర్హులైన పేదలందరికీ ఇందిరా మీ ఇల్లు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఇలాంటి సమస్య అనేక గ్రామాల్లో ఉందని ఆయన గుర్తు చేశారు వెంటనే బాధితులను ఆదుకోవాలని రాములు డిమాండ్ చేశారు వీరితోపాటు కోదాడ సిపిఎం పట్టణంగా కార్యదర్శి మిట్టగడపల ముత్యాలు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య,రైతుసంఘం జిల్లాకమిటీసభ్యులు ఆరే రామకృష్ణారెడ్డి, సైదుబాబు, శ్రీను, సునీత, కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





# రోడ్డు భద్రతపై అవగాహన

## సూర్యాపేటలో 'అరైవ్ అలైవ్

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

రోడ్డు ప్రమాదాల నివారణే లక్ష్యంగా సూర్యాపేట జిల్లా కేంద్రంలో కొత్త బస్ స్టాండ్ వద్ద 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక'లో భాగంగా ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా పట్టణ సీఐ వెంకట్ ఆధ్వర్యంలో జరిగిన అరైవ్ అలైవ్ ప్రోగ్రామ్‌కు ఆటో, క్యాబ్ డ్రైవర్లు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఐ వెంకట్ మాట్లాడుతూ డ్రైవర్లు నిబంధనలు పాటిస్తూ సురక్షితంగా గమ్యస్థానాలకు చేరుకోవాలని సూచించారు. అతివేగం, అజాగ్రత్త వల్ల ప్రాణాలు కోల్పోవడమే కాకుండా కుటుంబాలు వీధిన పడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రతి ఒక్కరూ హెల్మెట్, సీటు బెల్టు ధరించాలని, వాహన పత్రాలను వెంట ఉంచుకోవాలని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఏఎంవీఐ విక్రమ్ మాట్లాడుతూ వాహనాల ఫిట్‌నెస్ విషయంలో రాజీ పడకూడదని, ట్రాఫిక్ నిబంధనల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ట్రాఫిక్ ఎస్సై సాయిరాం మాట్లాడుతూ నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పలువురు రవాణా శాఖ అధికారులు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




# దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధికి కృషి చేస్తా

## ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక పట్టణస్థాయి సమావేశం

## దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పథంలో తీసుకెళ్తానని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ అన్నారు. మున్సిపల్ పరిపాలన పట్టణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక స్థాయి సమావేశం గురువారం మున్సిపల్ కార్యాలయంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా మున్సిపల్ కమిషనర్ పూర్ణచందర్ అధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే మాట్లాడుతూ దేవరకొండ అభివృద్ధిని చూస్తే నియోజకవర్గ అభివృద్ధి తెలుస్తుందని తెలిపారు. పట్టణంలో 200 పడకల ఆసుపత్రి జూనియర్ కళాశాల అభివృద్ధి తోపాటు పార్కులు విద్యుత్తు రోడ్లు 30 ఏళ్ల వరకు మంచినీటి సమస్య లేకుండా చేయడంతో పాటు ప్రణాళికలను సిద్ధం చేసి ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దుతానని తెలిపారు. నూతనంగా ఎన్నికైన మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు ఇప్పటికే మున్సిపాలిటీ లో గల 20వ వార్డులో సీసీ రోడ్లను నిర్మించడంతోపాటు చెత్తను తొలగిస్తూ మురుగు నీరుని తొలగిస్తూ ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల యొక్క అవసరాలను తీరుస్తున్నారని తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ సహకారంతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ జుబే జువ్వేరియా తభసుమ్ సమీర్, మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు, 20 వార్డుల కౌన్సిలర్లు మున్సిపల్ కార్యాలయ అధికారులు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




# పని ప్రదేశంలో రెండు సార్లు ఫోటో పద్ధతిని రద్దుచేయాలి" వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులుములకలపల్లి రాములు డిమాండ్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 16**

మునగాల:ఉపాధిహామీచట్టం కింద పనిచేస్తున్న కూలీలకు పని ప్రదేశంలో రెండుసార్లు ఫోటో పద్ధతి వలన సెల్ఫోన్ సిగ్నల్ సరిగా లేక వ్యవసాయ కూలీలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని వెంటనే ఫోటో పద్ధతిని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లాఅధ్యక్షులు ములకలపల్లి రాములు డిమాండ్ చేశారు, గురువారం మండల కేంద్రంలో ఉపాధిహామీపని ప్రదేశాన్ని సందర్శించి కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు,వెంటనే ప్రభుత్వం జోక్యం చేసుకొని కూలీలకు న్యాయంచేయాలని ఆయన అన్నారు,ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకొని చట్టంలో ఉన్నటువంటి అంశాలు అన్ని అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు మంచినీళ్లు టెంటు ఫ్లేస్ చిప్స్ అందజేయాలని వారి డిమాండ్ చేశారు, ఈకార్యక్రమంలో, వ్యవసాయకార్మిక సంఘం జిల్లాఉపాధ్యక్షులు సోమపంగు జానయ్య,జిల్లాకమిటీ సభ్యులు అరె రామకృష్ణారెడ్డి, మండలనాయకులు కిన్నెర వెంకన్న,తదితరులుపాల్గొన్నారు.



# ఇంటర్ బైపీసీలో 437/440 సాధించిన భూషరాజు దీపిక

**దేవరకొండ నీలగిరి వార్త**

దేవరకొండ పట్టణానికి చెందిన భూషరాజు దీపిక ఇంటర్ మొదటి సంవత్సరంలో బైపిసి విభాగంలో 437/440 మార్కులతో రాష్ట్రస్థాయి ర్యాంక్ ను సాధించింది. పేదరికం విద్యకు అడ్డు కాదని నిరూపిస్తూనే తనకు తానుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యను అభ్యసించి సరస్వతీ కటాక్షాన్ని పొందింది. తల్లిదండ్రులు బుస రాజు రాములు మంగమ్మ లు సైతం తన కుమార్తె సాధించిన మార్కుల పట్ల ఆనందాన్ని వ్యక్తం చేస్తున్నారు. కళాశాల ప్రిన్సిపాల్ రశ్మిత విద్యార్థిని అభినందించి శుభాకాంక్షలు తెలియజేసింది.



# స్వచ్ఛ సర్వేక్షన్ లో జాతీయ స్థాయిలో గుర్తింపుకు సహకరించాలి,

### ప్లాస్టిక్ నిషేధంతో స్వచ్ఛ సూర్యాపేట లక్ష్యం

### మున్సిపల్ చైర్మన్ మొరిశెట్టి నివేదిత లక్షాది

**నీలగిరి వార్త, సూర్యాపేట**

స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణానికి జాతీయ స్థాయిలో మరింత గుర్తింపు తెచ్చుకోవాలంటే ప్రజల భాగస్వామ్యం కీలకమని మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది అన్నారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో భాగంగా గురువారం భాస్కర్ ఇన్ బ్యాంకెట్ హాల్ లో పట్టణంలోని హోటళ్లు, రెస్టారెంట్లు, ఫంక్షన్ హాల్ యజమానులతో నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మొరిశెట్టి నివేదిత లక్షాది మాట్లాడారు. ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నిషేధించాల్సిన అవసరం ఉందన్నారు. తిన్న ఆహారం వృథా కాకుండా హోటల్ యజమానులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. అలాగే వ్యర్థాలను వినియోగించి బయోగ్యాస్ యూనిట్లు ఏర్పాటు చేసుకోవడం ద్వారా పర్యావరణ పరిరక్షణకు తోడ్పడాలని కోరారు.స్వచ్ఛ సర్వేక్షన్ 2026లో సూర్యాపేట పట్టణాన్ని జాతీయ స్థాయిలో మరింత ముందుకు తీసుకెళ్లాలంటే ప్రజల భాగస్వామ్యం అత్యవసరమని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు చురుకుగా పాల్గొని సూర్యాపేటకు మరొక్కసారి జాతీయ స్థాయిలో గుర్తింపు తీసుకురావాలని పిలుపునిచ్చారు.ప్రజలు తమ ఇళ్లలో తడి, పొడి, హానికర చెత్తను






వేరు చేసి ఇవ్వాలని, మురికి కాలువల్లో చెత్త వేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్లాస్టిక్ రహిత పట్టణంగా సూర్యాపేటను తీర్చిదిద్దేందుకు అందరూ సహకరించాలని కోరారు.మున్సిపల్ కమిషనర్ సి.హెచ్. హనుమంత రెడ్డి మాట్లాడుతూ, 2026లో సూర్యాపేటను జాతీయ స్థాయిలో ముందుకు తీసుకెళ్లడానికి ప్రజల సహకారం ఎంతో అవసరమని, సూచనలు, సలహాలు అందించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ యండి షఫీ ఉల్లా, మున్సిపల్ మేనేజర్ బుచ్చి బాబు,, సానిటరీ ఇన్‌స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, డీఈ సత్యారావు,టీపీఓ సోమయ్య,జూనియర్ అసిస్టెంట్ యండి గౌసుద్దీన్, ఎస్ఎస్ఆర్ ప్రసాద్,యాదగిరి , టెక్నికల్ పర్సన్ రంజిత్ కుమార్, పట్టణంలోని ఫంక్షన్ హాల్ రెస్టారెంట్, హోటల్స్ యజనులు తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి నల్లగొండ జిల్లా చెస్ సెలెక్షన్స్ -2026

**నీలగిరి వార్త, సూర్యాపేట:**

అండర్ 7,11,19. బాల, బాలికలకు చెస్ సెలెక్షన్స్ నిర్వహిస్తున్నట్లు సూర్యాపేట జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు గండూరి కృపాకర్, ఎల్ సతీష్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏప్రిల్ 19 వ తేదీ (ఆదివారం) ఉదయం 10 గంటలకు ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి చెస్ సెలెక్షన్స్ బాల, బాలికలకు స్థానిక (టి. టి. డి )కళ్యాణ మండపంలో నిర్వహిస్తున్నట్లు వారు తెలిపారు. ఈ పోటీలలో గెలుపొందిన వారిని హైదరాబాద్ లో జరిగే రాష్ట్ర స్థాయి చెస్ పోటీలకు పంపించబడతారని మరియు షీల్డ్స్, ప్రశంసా పత్రాలు అందిస్తామని వారు తెలిపారు. ఈ అవకాశాన్ని ఉమ్మడి నల్లగొండ జిల్లా చదరంగం క్రీడాకారులు ఉపయోగించుకోవాలని వారు కోరారు. వివరాలకు ఎల్ సతీష్ కుమార్ కార్యదర్శి, చరవాణి నెం. 9394753343 సంప్రదించాలని తెలిపారు.




# ప్రజాపాలన ప్రగతి ప్రణాళికతో, ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఒరిగింది ఏమీ లేదు. బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్

### ఇంటి కోసం పురుగుల మందు తాగిన దళిత మహిళ సునీత కు తక్షణమే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి. బిఆర్ఎస్

**మునగాల ప్రతినిధి నీలగిరి వార్త:, ఏప్రిల్16**

ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల ప్రత్యేక కార్యక్రమం తో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, చేయని పనులు చేసినట్టుగా అధికారుల చేత అంకెల గారడి చేస్తూ ప్రచార ఆర్భాటం తప్ప ప్రజలకు ఈ కార్యక్రమం ద్వారా ప్రత్యక్షంగా ఎలాంటి లబ్ధి జరగలేదని మాజీ జెడ్పిటిసి
బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు సుంకర అజయ్ కుమార్ అన్నారు, గురువారం మండల కేంద్రంలోని స్థానిక రైతు వేదిక నందు నిర్వహించిన విలేకరుల సమావేశంలో మండల బిఆర్ఎస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన6 గ్యారెంటీలు 420 హామీలను అమలు చేయకుండా, గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు మార్చి 6 నుండి జూన్ 12 వరకు 99 రోజులపాటు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక అనే ప్రత్యేక కార్యక్రమంతో లక్షల కోట్ల రూపాయల ప్రజాధనాన్ని వృధా చేస్తూ చేయని పనులు చేసినట్లుగా ప్రచారం చేసుకుంటూ అధికారుల చేత సభలు సమావేశాలు పెట్టి అబద్ధపు ప్రచారాన్ని నిర్వహిస్తూ ప్రజల్ని తప్పుదోవ పట్టించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశం అని ఆయన అన్నారు,మండల కేంద్రంలో గురువారం నిర్వహించిన ప్రజా పాలన మండల స్థాయి సమీక్ష సమావేశంలో మండల పరిధిలోని తడువాయి గ్రామానికి చెందిన దళిత మహిళ కోట సునీత కలెక్టర్ సమక్షంలో తనకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడడం పేద ప్రజల సొంతింటి కల సహకారం కోసం తమ ప్రాణాలను సైతం ఫణంగా పెడుతున్న పరిస్థితి స్పష్టంగా కనిపిస్తుంది అన్నారు, మండలంలోని పైలట్ గ్రామంగా తాడువాయి గ్రామంలో వందలాది ఇండ్లు మంజూరు చేసిన అధికారులు అన్ని



అర్హతలు ఉన్న నిరుపేద కుటుంబానికి చెందిన సునీత,కు ఇల్లు మంజూరు చేయడంలో రెండు సంవత్సరాల కాలంగా నిర్లక్ష్యం వహించడం వల్లనే నేడు ఆమె ఆత్మహత్యకు పాల్పడడానికి కారణం అయిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు, ఇప్పటికైనా తక్షణమే దళిత మహిళా సునీతకు మెరుగైన వైద్య సహాయం అందించి,ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, గ్రామంలో గతంలో చోటు చేసుకున్న ఇందిరమ్మ ఇండ్ల అవినీతి పైన ప్రత్యేక విచారణ నిర్వహించాలని, ఇంకా గ్రామంలో నిజమైన లబ్ధిదారులకు నేటికీ ఇందిరమ్మ ఇల్లు రావడం లేదని వారందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసి పేద ప్రజల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వ అధికారులు కృషి చేయాలని ఆయన ఈసందర్భంగా డిమాండ్ చేశారు, ఈసమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు తొగరు రమేష్, మునగాలమాజీ పిఏసిఎస్ చైర్మన్ కందిబండ సత్యనారాయణ, మాజీ జెడ్పిటిసి కోళ్ల ఉపేందర్, తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలకు విరుద్ధంగా ఆటోలు నడిపితే చర్యలు తీసుకుంటాం: ఎస్సై శివకుమార్

**చండూరు, నీలగిరి వార్త ప్రతినిధి, ఏప్రిల్ 16 :**

మండలంలో ఉన్న ఆటో డ్రైవర్లు ప్రభుత్వ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని, ఇందుకు విరుద్ధంగా ఆటోలు నడిపితే చర్యలు తీసుకుంటామని చండూరు ఎస్సై జె.శివకుమార్ తెలిపారు. గురువారం చండూరు మండల కేంద్రంలో స్థానిక ఆటో డ్రైవర్లకు రోడ్డు ప్రమాదాలు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని సూచించారు. ఆటో డ్రైవర్లు డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలని, మైనర్లకు ఆటోలు ఇవ్వకూడదని చెప్పారు. మద్యం తాగి వాహనాలు నడపవద్దని, ట్రాఫిక్ నియమాలను తప్పనిసరిగా పాటించాలని హెచ్చరించారు.
? ద్విచక్ర వాహనదారులు ప్రాణ రక్షణ కొరకు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, ఇది కేవలం పోలీసుల కోసమే కాదని మీ కుటుంబ భద్రత కోసమేనని గుర్తు చేశారు. రోడ్డు నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదరహిత నిర్మించగలమని, ప్రతి డైవర్ బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేయాలి

### మండల స్థాయిలో సమస్యల పరిష్కారానికి ప్రత్యేక వేదిక మండల సభ

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవర్

**మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 16**

మునగాల:ప్రజల సంక్షేమ పథకాలు సమర్థవంతంగా అమలు చేసేందుకు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని ప్రభుత్వం చేపడుతుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ తెలిపారు. 99 రోజుల ప్రజాపాలన - ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా గురువారం మునగాల మండల కేంద్రంలోని రైతు వేదిక లో ఏర్పాటు చేసిన మండల సభలో జిల్లా ఎస్పీ నరసింహ తో కలిసి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజా సమస్యలను అధికారులు గుర్తించి తక్షణమే పరిష్కరించేందుకు కృషి చేయాలని సూచించారు. గ్రామ సభలలో ప్రజా సమస్యలపై అందరూ సమన్వయం చేసుకుంటూ అభివృద్ధి, సంక్షేమం అందరికి చేరడమే ప్రభుత్వ లక్ష్యం అని అన్నారు. గ్రామ, మండల వ్యవస్థ బలోపేతం ఆయ్యి వేగవంతంగా సేవలు అందించాలని తెలిపారు. సమస్య లేని గ్రామాలు ఉండవని, సమస్యను గుర్తించి సత్వరమే సమస్యకు పరిష్కారం ఏ విధంగా జరుగుతుందో ఆలోచన చేసి వెంటనే పరిష్కరించాలని అన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను అర్హులైన అందరికి చేరాలని, చాలా మందికి ప్రభుత్వ పథకాలపై అవగాహన లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరు ప్రభుత్వ పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పేద విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం రూ.200కోట్లతో యాంగ్ ఇండియా స్కూళ్లను నిర్మిస్తుందన్నారు. అనంతరం వివిధ శాఖల అధికారులు వారి పరిధిలో అమలవుతున్న సంక్షేమ పథకాల అమలు తీరును కలెక్టర్ వివరించారు. మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు రుణ మాఫీ, రైతు బీమా, ఇందిరమ్మ ఇళ్లు, స్వయం సహాయక సభ్యులకు మంజూరైన వడ్డీ లేని రుణాల వివరాలు, కొత్త రేషన్ కార్డులు, పాస్ బుక్కులు, సన్న బియ్యం పంపిణీ, వైద్య సేవలు, తదితర పథకాలకు సంబంధించి లబ్ధిదారుల పూర్తి వివరాలను మండల ప్రజలకు తెలియజేశారు. అదే విధంగా ఇటీవల నూతనంగా ప్రవేశపెట్టిన ముఖ్యమంత్రి అల్పాహారం పథకం, ఇందిరమ్మ జీవిత కుటుంబ బీమా, మధ్యాహ్న భోజన పథకం - ఇంటర్మీడియట్, సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించారు. వివిధ పథకాల లబ్ధిదారులు తమకు అందిన ప్రయోజనాలపై సంతృప్తి వ్యక్తం చేస్తూ.. రాష్ట్ర ప్రభుత్వానికి ఈ సందర్భంగా లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాఎస్పీ మాట్లాడుతూ, రోడ్లపై తల్లిదండ్రులు ఆజాగ్రత్తగా





ఉండడం వల్ల చాలా మంది పిల్లలు రోడ్డు ప్రమాదాలకు గురయ్యారని తెలిపారు. రోడ్డు నియమాల గురించి రోడ్లపై పాటించాల్సిన జాగ్రత్తల గురించి విద్యార్థులు ఇంట్లో తల్లిదండ్రులకు తెలియజేయాలని హెల్మెట్ వాడడం సిట్ బెల్ట్ ధరించడం గురించి వివరించాలని అన్నారు. మద్యం మత్తులో వాహనాలు నడపకూడదు అనే విషయం గురించి తల్లిదండ్రులకు లేఖల ద్వారా తెలియజేయాలని సూచించారు. ప్రయాణ సమయంలో హెల్మెట్ ధరిస్తామని సీట్ బెల్ట్ పెట్టుకుంటామని మద్యం తాగి వాహనాలు నడపమని తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలని పిలుపునిచ్చారు.అనంతరం రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించి కరపత్రాలు అందించారు.ఈకార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి డి.శిరీష, తహసిల్దార్ వి సరిత ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, సర్పంచ్ ప్రమీల ఇతర సంబంధిత అధికారులు, సిబ్బంది, మండల ప్రజలు పాల్గొన్నారు.

# రైతు వ్యతిరేక విధానాలను విడనాడాలి:

### సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం

### మోడీ ప్రజా వ్యతిరేక విధానాలపై కార్మిక వర్గం పోరాటానికి సిద్ధం కావాలి

**చండూరు, నీలగిరి వార్తా ప్రతినిధి, ఏప్రిల్ 16 :**

కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతువ్యతిరేక విధానాలను విడనాడాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. గురువారం చండూరు మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం చిట్టిమల్ల లింగయ్య అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,నరేంద్ర మోడీ ప్రభుత్వం మూడోసారి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజా వ్యతిరేక విధానాలు వేగంగా అమలు చేస్తుందని విమర్శించారు. రైతాంగం కార్మిక వర్గం తమ హక్కుల కోసం పోరాడుతుంటే ఇవేమీ పట్టించుకోకుండా కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవహరిస్తుందన్నారు. వారి లాభాల కోసమే ప్రభుత్వ రంగాన్ని ప్రైవేటుపరం చేస్తుందన్నారు. బ్రిటిష్ కాలం నుండి పోరాడి సాధించుకున్నటువంటి 44 కార్మిక చట్టాలలో 29 చట్టాలను 4 లేబర్ కోడ్స్ మార్పు చేయడం దుర్మార్గమన్నారు. ఈ కోడ్స్ అమలు జరిగితే కార్మికులు బానిసలుగా మారతారని అన్నారు.ఈ కోడ్స్ వల్ల కార్మికులు సమ్మె చేసే హక్కు,సంఘం పెట్టుకునే హక్కు, జీతభత్యాల కోసం భేరసారాల హక్కు కోల్పోతారన్నారు. పనిగంటలు విపరీతంగా పెరుగుతాయన్నారు. వెంటనే నాలుగు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి కేంద్రాలకు వరి ధాన్యాన్ని తెచ్చి 20 రోజులు కావస్తున్న నేటికి ధాన్యానికి కాంటాలు వేయకపోవడంతో రైతాంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఐకెపి కేంద్రాలకు వచ్చిన ధాన్యాన్ని కొనుగోలు చేసి, వచ్చిన ధాన్యాన్ని వచ్చినట్లు కాంటాలు వేయాలన్నారు. అకాల వర్షాలు వస్తే ధాన్యం తడిసిపోయే ప్రమాదం ఉందని, ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైతాంగాన్ని ఆదుకోవాలని ఆయన అన్నారు.మే 1న జరిగే మేడే దినోత్సవాన్ని అన్ని రంగాల కార్మికులు తప్పనిసరిగా పాల్గొని జయప్రదం చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు, మండల కమిటీ సభ్యులుచిట్టిమల్ల లింగయ్య,రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, సిపిఎం మండల కమిటీ సభ్యులు కొత్తపల్లినర్సింహా, గౌసియా బేగం తదితరులు పాల్గొన్నారు




# ఎంపీ వేము నరేందర్ రెడ్డి కి శుభాకాంక్షలు తెలియజేసిన.

## వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకులు కరాటే ప్రభాకర్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

నూతనంగా రాజ్యసభ సభ్యునిగా ఎన్నికైన వేము నరేందర్ రెడ్డి నేడు ఢిల్లీలో పార్లమెంటులో ప్రమాణస్వీకారం సందర్భంగా వరంగల్ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కరాటే ప్రభాకర్ వేము నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసి శాలువాతో సత్కరించారు.



## తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ కీలక సమస్యలపై.

# రాష్ట్ర ఉన్నత అధికారులకు రిప్రెజెంటేషన్.

**వరంగల్ బ్యూరో నీలగిరి వార్త**

తెలంగాణ గవర్నమెంట్ ఫార్మసీ ఆఫీసర్స్ అసోసియేషన్ (౧౯౯౭) సెంట్రల్ కమిటీ అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్ నాయకత్వంలో రాష్ట్ర ఉన్నతాధికాయిలను కలిసి ఫార్మసీ ఆఫీసర్స్‌కు సంబంధించిన కీలక సమస్యలపై రీప్రజెంటేషన్స్ సమర్పించి విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలు సానుకూలంగా, విజయవంతంగా ముగిశాయి. హెల్త్ మినిస్టర్ గారు బిజీ షెడ్యూల్ కారణంగా, వారం రోజుల తర్వాత ఫార్మసీ ఆఫీసర్స్‌తో ప్రత్యేక సమావేశం నిర్వహించి సమస్యలపై చర్చిస్తామని హామీ ఇచ్చారు. ప్రధాన అంశాలు పెండింగ్‌లో ఉన్న రెగ్యులరైజేషన్ ప్రొబేషన్ డిక్లరేషన్ సమస్యలు అడ్‌హాక్ రెగ్యులర్ ప్రమోషన్స్‌పై చర్యలుసీనియర్ ఫార్మసీ ఆఫీసర్స్‌కు చీఫ్ / జిల్లా ఫార్మసీ ఆఫీసర్ ప్రమోషన్స్ ప్రక్రియ ప్రారంభం(104) సర్వీసులో పనిచేసిన వారికి పెండింగ్ వేతనాల చెల్లింపు పై త్వరిత చర్యలు పల్లె, బస్తీ దవాఖానాల్లో ఫార్మసీ ఆఫీసర్స్ నియామకం732 పోస్టుల నియామక ప్రక్రియ వేగవంతం+.ూ.ల ప్రకారం ఫైనాన్స్, ×ఖీవీ×ూ, ట్రెజరీ విభాగాల్లో నామెన్‌క్లేచర్ మార్పులులి పే స్కేల్ సవరణురియు కొత్త పోస్టుల మంజూరువేతనాల పెంపు పై వినతిపై సమస్యలన్నింటిపై అధికారులతో సమగ్రంగా చర్చించి, వీలైనంత త్వరగా పరిష్కారం చేయాలని కోరడమైనది. అధికారులు సానుకూలంగా స్పంస్తూ సమస్యల పరిష్కారానికి హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ కందకట్ల శరత్



బాబు, హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు ఏ.వి. శ్రీహరి, కార్యదర్శి ఆనంద్ కుమార్, రాష్ట్ర నాయకులు కే. సత్యం, మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు డి. ప్రకాష్ రావు, నిర్మల్ జిల్లా నాయకులు మోహన్ రెడ్డి, సిద్ధిపేట నాయకులు ఏ.కె. ఖాన్, కరీంనగర్ జిల్లా నాయకులు ఇక్బాల్ అహ్మద్, హైదరాబాద్ జిల్లా నాయకురాళ్లు రాధిక, అలేఖ్య తదితరులు పాల్గొన్నారు.

# మున్నూరు కాపు రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శిగా అనంతుల రమేష్

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**



మున్నూరు కాపు సంఘం తెలంగాణ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శిగా అనంతుల రమేశ్ నియమితులయ్యారు.. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు సర్దార్ పుటం పురుషోత్తం రావు పటేల్ ఉత్తర్వులు జరిచేసారు.. ఈ సందర్భంగా తన నియామకానికి కృషి చేసిన రాష్ట్ర మున్నూరు కాపు కుల బంధావులకు వేములవాడ ఎమ్మెల్యే విప్ ఆది శ్రీనివాస్, కేంద్ర మంత్రి వర్యులు ఎంపీ బండి సంజయ్ కుమార్, మాజీ మంత్రి వర్యులు కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చల్ల హరిశంకర్ గారికి కృతజ్ఞతలు తెలిపారు. మున్నూరు కాపు తెలంగాణ సంఘం నియమ నిబంధనలకు, రాష్ట్ర కమిటీ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తూ మున్నూరు కాపుల ఐక్యత సంక్షేమానికి పాటు పడుతూ సమాజంలోని బహుజన కులాలతో సఖ్యతగా ఉంటూ మున్నూరు కాపు సంఘం అభివృద్ధికి పాటుపడతానని అనంతుల రమేష్ వెల్లడించారు

# పూలే ద్విశత జయంతి కమిటీలో ఆర్. కృష్ణయ్యకు స్థానం

**నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి**

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అధ్యక్షతన నిర్వహించబడనున్న మహాత్మా జ్యోతిరావు పూలే ద్విశత జయంతి ఉత్సవాల జాతీయ కమిటీలో జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య (టైగర్ ఆర్. కృష్ణన్న) సభ్యునిగా ఎంపిక కావడం విశేష ప్రాధాన్యతను సంతరించుకుంది.ఈ ప్రతిష్టాత్మక కమిటీలో మాజీ రాష్ట్రపతులు, మాజీ ప్రధానులు, బీసీ వర్గాల హక్కుల సాధన కోసం దశాబ్దాలుగా నిరంతర పోరాటం సాగించిన ఆర్. కృష్ణయ్యకు ఈ కమిటీలో స్థానం కల్పించడం గౌరవప్రదమైన నిర్ణయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం పేర్కొన్నారు.బీసీ ఉద్యమ చరిత్రలో ఆర్. కృష్ణయ్య పోరాటాలు కీలక మలుపు తిప్పాయని ఆయన వివరించారు. దేశంలో ఎక్కడ లేనివిధంగా బీసీ విద్యార్థుల కోసం గురుకుల విద్యాసంస్థలు, బీసీ హాస్టల్స్ ఏర్పాటు చేయించడంలో ఆయన పోరాటం చారిత్రాత్మకమని పేర్కొన్నారు. గ్రామీణ, పేద కుటుంబాల పిల్లలకు నాణ్యమైన విద్య అందించేందుకు ఈ సంస్థలు పెద్ద ఎత్తున దోహదపడ్డాయని తెలిపారు.అలాగే, బీసీ విద్యార్థులు చదువుకుంటేనే సమాజంలో చైతన్యం పెరిగి, ఆ చైతన్యం వారిని రాజ్యాధికార వైపు దారితీస్తుందనే దృఢ నమ్మకంతో ఆర్. కృష్ణయ్య ఉద్యమాలను ముందుకు నడిపారని గుజ్జ సత్యం స్పష్టం చేశారు. ఈ దిశగా స్కాలర్‌షిప్‌లు, ఫీజు రీయింబర్స్‌మెంట్, కోచింగ్ సదుపాయాలు, హాస్టల్స్ వంటి అనేక సంక్షేమ పథకాలను సాధించడం ఆయన ఉద్యమ విజయాల ప్రతిఫలమని పేర్కొన్నారు.ఈ చర్యలు లక్షలాది బీసీ విద్యార్థుల భవిష్యత్తును మార్చడంతో పాటు, సమాజంలో విద్యా సమానత్వాన్ని



బలోపేతం చేశాయని ఆయన అభిప్రాయపడ్డారు.2028 ఏప్రిల్ 11 వరకు కొనసాగనున్న ఈ కమిటీ ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా పూలే ద్విశత జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు.ప్రధాని నరేంద్ర మోదీ మార్గదర్శకత్వంలో, ఆర్. కృష్ణయ్య నాయకత్వంలో ఈ వేడుకలను విజయవంతం చేయాలని గుజ్జ సత్యం పిలుపునిచ్చారు.

“బీసీలు విద్యతో చైతన్యవంతులై రాజ్యాధికారంలో భాగస్వాములు కావాలన్న లక్ష్యంతో సాగిన ఉద్యమం నేడు ఫలితాలను ఇస్తోంది. ఈ వేడుకలు ఆ దిశగా మరింత ప్రేరణనిస్తాయి” అని గుజ్జ సత్యం పేర్కొన్నారు.

# బాన్సువాడలో డ్రైవర్లకు ఉచిత వైద్య శిబిరం - ' అవగాహన రహదారి భద్రత అవగాహన - రవాణా శాఖ

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా బాన్సువాడలో రవాణా శాఖ ఆధ్వర్యంలో ఆరైవ్ ఆలైవ్ (సురక్షితంగా చేరుకోండి) ఇతివృత్తంతో డ్రైవర్లు మరియు సాధారణ ప్రజల కోసం ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి విజయభాస్కర్, ఉప జిల్లా వైద్య ఆరోగ్య అధికారి విద్య, జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి రోహిత్, సహాయక మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మధుకర్, కృష్ణ తేజ పాల్గొన్నారు. ఈ సందర్భంగా విజయభాస్కర్ మాట్లాడుతూ, వయసుతో వచ్చే కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా సమయానికి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.డి ఐ ఓ రోహిత్ ప్రథమ చికిత్స మరియు సిపిఆర్ విధానాలపై అవగాహన కల్పించారు. అత్యవసర పరిస్థితుల్లో సకాలంలో సహాయం అందించడం ప్రాణాలను కాపాడగలదని తెలిపారు. జిల్లా రవాణా అధికారి జె. శ్రీనివాస్ మాట్లాడుతూ, డ్రైవర్ల ఆరోగ్యం రహదారి భద్రతలో కీలక పాత్ర పోషిస్తుందని, ఆరోగ్య పరీక్షలు క్రమం తప్పకుండా చేయించుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో రవాణా శాఖ మరియు వైద్య శాఖ సిబ్బంది పాల్గొనగా, పెద్ద సంఖ్యలో డ్రైవర్లు మరియు ప్రజలు హాజరై వైద్య సేవలను వినియోగించుకున్నారు.





# బాధిత కుటుంబాన్ని పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి

**నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి**

రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ అర్బన్ మండలం రుద్రవరం మాజి సింగిల్ విండో డైరెక్టర్ వంకాయల రాజశేఖర్ తల్లి “వంకాయల నర్సవ్వ” ఇటీవల మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన లిబీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి స్థానిక ఉప సర్పంచ్ బెజగం మహేష్ బీఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నడిగొట్ల హరికృష్ణ, బీఆర్ఎస్వీ జిల్లా కో-ఆర్డినేటర్ వనపట్ల సందీప్ రెడ్డి,కట్ట తిరుపతి, కట్ట ఎల్లయ్య ,పచ్చిమట్ల శ్రీనివాస్, మడుగురి రాజు, ఎరుగొప్పుల బాబు, వంకాయల వెంకటి ,





# ఇండోర్ స్టేడియం పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:**

జిల్లా కేంద్రంలోని ఇందిరాగాంధీ స్టేడియం పక్కన నిర్మాణంలో ఉన్న ఇండోర్ స్టేడియం పనులను జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ గురువారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా నిర్మాణ పనుల పురోగతిని సమీక్షించి, జరుగుతున్న పనుల నాణ్యతను అంచనా వేసి, ప్రాజెక్టును నిర్ణీత గడువులో పూర్తి చేయడానికి అవసరమైన మార్గదర్శకాలను సంబంధిత అధికారులకు అందించారు.అలాగే అక్కడ నిర్వహిస్తున్న కబడ్డీ సమ్మర్ కోచింగ్ క్యాంపును సందర్శించి, విద్యార్థులతో కలిసి కబడ్డీ ఆడి వారిని ప్రోత్సహించారు.ఈ ఇండోర్ స్టేడియంలో 4 షటిల్ బ్యాడ్మింటన్ కోర్టులు, యోగా హాల్, ఇండోర్ గేమ్స్ సదుపాయాలు, జిమ్, రైఫిల్ షూటింగ్, స్క్వాష్ కోర్ట్ వంటి ఆధునిక సౌకర్యాలు ఏర్పాటు చేయబడుతున్నాయి. జిల్లాలో యువతకు క్రీడలు, వినోద కార్యక్రమాలను ప్రోత్సహించేందుకు మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తామని కలెక్టర్ తెలిపారు. ఇందిరాగాంధీ స్టేడియాన్ని అన్ని రకాల క్రీడా సదుపాయాలతో అభివృద్ధి చేయడానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో కామారెడ్డి ఆర్‌డీవో ఎన్.వై. గిరి, పబ్లిక్ హెల్త్ డీఈ సంతోష్, కాంట్రాక్టర్ ఏజెన్సీ సభ్యుడు వెంకటరమణ, జిల్లా యువజన క్రీడల శాఖ అధికారి తదితరులు పాల్గొన్నారు.









# చలివేంద్రం ఏర్పాటు - ప్రజల దాహార్తిని తీర్చేందుకు తోడ్పాటు

## బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్ర చౌరస్తాలో బిఆర్ఎస్ నాయకులు జలిగం రాకేష్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన చలివేంద్ర ప్రారంభోత్సవ కార్యక్రమానికి బిఆర్ఎస్ ఎల్పి విప్, ఎమ్మెల్యే కేపీ.వివేకానంద్ ఏసీపీ వెంకట్ రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై చలివేంద్రాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడితూ....చలివేంద్రం ఏర్పాటు - ప్రజల దాహార్తిని తీర్చేందుకు తోడ్పాటు అని, చలివేంద్రాల ద్వారా ప్రజలకు సేవచేయడం ఆ దైవానికి సేవ చేసినట్టేనని అన్నారు.
ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జీడిమెట్ల డివిజన్ సమన్వయ కమిటీ సభ్యులు, కుత్బుల్లాపూర్ డివిజన్ నాయకులు నాయకులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





# వేం నరేందర్ రెడ్డి ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో పాల్గొన్న కూన శ్రీశైలం గౌడ్

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

తెలంగాణ రాష్ట్రం నుండి రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారు ఈరోజు ఢిల్లీలో జరిగిన వారి ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొన్నారు.కుత్బుల్లాపూర్ మాజీ శాసనసభ్యులు కూన శ్రీశైలం గౌడ్ ఢిల్లీలో పార్లమెంట్ ఆవరణలో రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన కాంగ్రెస్ నాయకులు వేం నరేందర్ రెడ్డి గారి ప్రమాణ స్వీకరణ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు...అనంతరం శ్రీశైలం గౌడ్ గారు రాజ్యసభ సభ్యులు పెద్దలు వేం నరేందర్ రెడ్డి ని కలిసి శుభాకాంక్షలు అభినందనలు తెలియజేశారు...
ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజ్యసభ సభ్యులుగా ఎన్నికైన పెద్దలు వేం నరేందర్ రెడ్డి గారు రాజ్యసభలో తెలంగాణ వానిని మరింత బలంగా వినిపించి తెలంగాణ అభివృద్ధి వారి భాగస్వామ్యం మరింత ఉండాలని కోరారు...ఈ కార్యక్రమంలో పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు, మేడ్చల్ మాజీ ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి గారు, మరియు హుస్నాబాద్ కాంగ్రెస్ నాయకుడు బొమ్మ శ్రీరాం గారు తదితరులు పాల్గొన్నారు..



# స్థానిక సమస్యలపై పాదయాత్ర నిర్వహించిన మాజీ కార్పొరేటర్ కొలుకుల జగన్.

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

జగద్గిరిగుట్ట డివిజన్ పరిధిలోని గురువారం రోజు( మగ్దూం నగర్ నుండి బీరప్ప నగర్ వరకు (సీసీ. రోడ్స్ ) పనులను డివిజన్ తాజా మాజీ లికార్పొరేటర్ కొలుకుల జగన్ పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సమస్యల పరిష్కారం కోసం తను కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీసీ. రోడ్డ్ పనులను అతి త్వరలో పూర్తి చేస్తామని చెప్పారు ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ డిపార్ట్మెంట్ ఏఈ రాధాకృష్ణరెడ్డి. వేణు యాదవ్ మోహన్ రెడ్డి నరేష్ రాజు. సంపత్ రెడ్డి సునీల్ రెడ్డి.బస్తీ వాసులు పాల్గొన్నారు.



# విధి వ్యాపారులను వీధిన పడేయకండి






**సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

రేవంత్ రెడ్డి ప్రభుత్వం 99 రోజుల ప్రజా పాలన పేరిట ప్రజలకు ఇబ్బంది కలిగించే ఆక్రమణలు తొలగిస్తున్నామనే పేరుతో వీధి వ్యాపారులను తొలగించడం అన్యాయమని వెంటనే అటువంటి నిర్ణయాలను ఉపసంహరించుకోవాలని అన్నారు.గాంధీనగర్ పారిశ్రామిక వాడలో గత 30 సంవత్సరాలుగా రోడ్డు కు 10 ఫీట్ల దూరంలో చిన్న డబ్బాలో వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నటువంటి పేదవాళ్లను తొలగిస్తామంటే వాళ్ళ జీవితాలను వాళ్ళ కుటుంబాలను రోడ్డున పాలు చేయడమేనని అలాంటి నిర్ణయాలు రాష్ట్ర ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకొస్తుందని కావున ట్రాఫిక్కు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలిగించని విధి వ్యాపారులను ఇబ్బంది చేయొద్దని నేడు సిపిఐ ఏఐటీయూసీ ఆధ్వర్యంలో షాపూర్ నగర్ లోని ఇండస్ట్రియల్ కార్యాలయంలో మేనేజర్ శ్రీవాణి గారికి కలిసి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతంలో వీధి వ్యాపారం చేసుకునే వారికి ప్రభుత్వం గుర్తింపు కార్డులను ఇచ్చిందని అలాగే లోన్లు కూడా ఇచ్చిందని ఈ విధంగా విధి వ్యాపారులు ప్రభుత్వం చే గుర్తింపబడ్డవాళ్ళు కాబట్టి వారిని తొలగించడం అన్యాయమని వీధి వ్యాపారులకు వర్తించే చట్టాలు అమలు చేసి వారికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత అధికారులు దేనని అన్నారు. డబ్బులు చెల్లించి కిరాయిలు తీసుకునే పరిస్థితి లేనందు వల్లే వారు రోడ్డుపై వ్యాపారం చేస్తున్నారని ప్రభుత్వం పైన ఆధారపడకుండా సొంతంగా జీవనోపాధిని కల్పించుకుంటున్నారని అలాంటి వారి పైన మానవతా దృక్పథంతో పనిచేయాలని వారికి అన్యాయం చేయొద్దని, వాళ్ల తరపున పోరాడటానికి సిపిఐ మరియు ఏఐటీయూసీ నాయకత్వం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని తెలియజేశారు. గత నాలుగు సంవత్సరాల క్రితం ఇదే విధంగా ఇబ్బంది చేస్తే అప్పటి మేనేజర్ మాధవి మేడం గారు క్షేత్ర పర్యటన చేసి వారు రోడ్డుకు దూరంగానే ఉన్నారని ప్రజలకు గాని ట్రాఫిక్కు గానీ ఎలాంటి ఇబ్బంది లేదని నిర్ధారించుకొని వారికి ఎలాంటి నష్టం జరగకుండా చూస్తామని హామీ ఇచ్చారని అన్నారు కావున గతంలో ఇచ్చిన హామీ ప్రకారం విధి వ్యాపారులకు ఎలాంటి నష్టం చేకూర్చొద్దని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఉమా మహేష్ ఏఐటీయూసీ అనుబంధ విధి వ్యాపారుల సంఘం అధ్యక్షులు జావిద్, కార్యదర్శి యాదగిరి, సంఘం నాయకులు చాంద్, ఖాన్, జుబేర్,ఆదిల్, మహేష్, రవీందర్ సింగ్, శ్రీ పత్, ముస్తఫా లతోపాటు వీధి వ్యాపారులు పాల్గొనడం జరిగింది.

# వాసవి క్లబ్ అసోసియేషన్ వారికి పూర్తి సహకారం





**మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్**

**నీలగిరి వార్త ప్రతినిధి (టి. రమేష్ )కుత్బుల్లాపూర్ :**

కైసర్ నగర్ వాసవి క్లబ్ వనిత వీరభద్ర అసోసియేషన్ ప్రమాణస్వీకారన మహోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మేడ్చల్ మల్కాజిగిరి డిసిసి వైస్ ప్రెసిడెంట్ కూన శ్రీనివాస్ గౌడ్ పాల్గొన్నారు.గాజులరామారం డివిజన్ పరిధిలోని కైసర్ నగర్ వాసవి క్లబ్ వీరభద్ర నూతన కమిటీ అధ్యక్షురాలుగా భవాని గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా వారి ప్రమాణ స్వీకరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేడ్చల్ మల్కాజ్గిరి డిసిసి ఉపాధ్యక్షులు కూన శ్రీనివాస్ గౌడ్ గారు ముఖ్యఅతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు..
ఈ సందర్భంగా డిసిసి ఉపాధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ ఆర్యవైశ్యులు అన్ని రంగాల్లో అభివృద్ధిలో ముందుంటారని, అదేవిధంగా కష్టం వస్తే కుల మతాలకు అతీతంగా సహాయ సహకారాలు అందిస్తారని తెలియజేశారు, అదేవిధంగా మా యొక్క సహాయ సహకారాలు ఎల్లప్పుడూ వాసవి క్లబ్ అసోసియేషన్ వారికి ఉంటాయని తెలిపారు.. అదేవిధంగా నూతన అధ్యక్షురాలుగా ఎన్నికైన భవాని గారికి మరియు వారి కార్యవర్గ సభ్యులందరికీ శుభాకాంక్షలు అభినందనలు తెలిపారు..
అనంతరం నూతన అధ్యక్షులు మరియు వారి కార్యవర్గ సభ్యులకు కూన శ్రీనివాస్ గౌడ్ కి శాలువాతో సత్కరించారు.ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ ప్రతినిధులు సముద్రాల కృష్ణమూర్తి, ప్రదీప్ కుమార్ మరియు కాంగ్రెస్ నాయకులు బుచ్చిరెడ్డి, తోసిపు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యకు మహర్దశ: ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్

**నీలగిరి వార్త ప్రతినిధి షాద్ నగర్**

ముఖ్య అంశాలు:నాణ్యతతో, వేగంగా పనులు పూర్తి చేయాలని ఆదేశం.రూ. 200 కోట్లతో కార్పొరేట్ స్థాయిలో విద్యా సౌకర్యాలు.సమస్యలు ఉంటే నేరుగా తన దృష్టికి తీసుకురావాలని సూచన.కొందుర్గు, ఏప్రిల్ 16:రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల నిర్మాణంతో ప్రభుత్వ విద్యారంగంలో నూతన అధ్యాయం మొదలవుతుందని షాద్‌నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ పేర్కొన్నారు. గురువారం సాయంత్రం కొందుర్గు మండల కేంద్రం సమీపంలో నిర్మాణ దశలో ఉన్న ఇంటిగ్రేటెడ్ పాఠశాల పనులను ఆయన స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు.?విశ్వవిద్యాలయ తరహాలో సౌకర్యాలు?ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, పేద విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను ఉచితంగా అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ఈ భారీ ప్రాజెక్టును చేపట్టిందని తెలిపారు. సుమారు 200 కోట్ల రూపాయల భారీ వ్యయంతో సకల సౌకర్యాలతో ఈ పాఠశాలను నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. ఒక యూనివర్సిటీ ప్రాంగణాన్ని తలపించేలా అన్ని వసతులు ఇక్కడ అందుబాటులోకి వస్తాయని ఆయన వివరించారు.?"విద్యతోనే సమాజం అభివృద్ధి చెందుతుంది. అందుకే ప్రజా పాలన ప్రభుత్వంలో విద్య, వైద్య రంగాలకు మొదటి ప్రాధాన్యత ఇస్తున్నాం."--- వీర్లపల్లి శంకర్, ఎమ్మెల్యే?కాంట్రాక్టర్లకు కీలక సూచనలు ?పనుల పురోగతిని కాంట్రాక్టర్‌ను అడిగి తెలుసుకున్న ఎమ్మెల్యే, నిర్మాణంలో ఎక్కడా నాణ్యత లోపించకూడదని స్పష్టం చేశారు.?నిర్విరామంగా పనులు: ఎటువంటి జాప్యం లేకుండా పనులను వేగవంతం చేయాలి.?సమస్యల పరిష్కారం: బిల్లుల చెల్లింపులో గానీ, ఇతర సాంకేతిక ఇబ్బందులు గానీ ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని, వాటిని తక్షణమే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.?ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ సులోచన కృష్ణారెడ్డి, ఉప్పరిగడ్డ సర్పంచ్ చందు నాయక్, ఇతర స్థానిక నాయకులు మరియు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



# ప్రభుత్వ భూమి కబ్జా

## - మున్సిపల్ కమిషనర్ బిఆర్ఎస్ కౌన్సిలర్ల పిర్యాదు

తాండూరు, ప్రభుత్వ భూమి కబ్జా నిర్మాణం చెపుడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని బిఆర్ఎస్ కౌన్సిలర్లు మున్సిపల్ కమిషనర్కు పిర్యాదు చేశారు. తాండూర్ మున్సిపాలిటీ కార్యాలయం ముందుభాగంలో ఉన్న సర్వే నంబర్ 130 లో సుమారు 36 గుంటల ప్రభుత్వ భూమి ఉంది. అట్టి విలువైన ప్రభుత్వ భూమిలో, అమేర్ అబ్దుల్లా అనే వ్యక్తి అక్రమంగా ఆక్రమణ చేసి, అందులోని సుమారు 16 గుంటల భూమిపై, గజానికి దాదాపు ?80,000/- మార్కెట్ విలువ ఉన్న ప్రదేశంలో, మెయిన్ రోడ్ ఫేస్‌లో కమర్షియల్ కాంప్లెక్స్ నిర్మాణం చేపడుతున్నాడని పిర్యాదు చేశారు. ఈ నిర్మాణం మున్సిపాలిటీ కార్యాలయం ఎదుటనే జరుగుతున్నప్పటికీ, రాత్రి 12 గంటల సమయంలో గోప్యంగా పనులు నిర్వహించడం, అధికారులు వచ్చేటప్పుడు పనులు ఆపి, వెళ్లిన తర్వాత మళ్లీ ప్రారంభించడం జరుగుతోందని పిర్యాదులో పేర్కొన్నారు. ఇది స్పష్టంగా చట్టాన్ని తప్పించుకునే ప్రయత్నం చేస్తున్నారని వ్యాపోయారు. ఇదే విధంగా గతంలో సర్వే నంబర్ 111 లో కూడా ప్రభుత్వ భూమిని అక్రమంగా ఆక్రమించి నిర్మాణాలు చేపట్టిన సంఘటనలు ఉన్నాయన్నారు. దీన్ని ఆసరాగా తీసుకున్న మరికొందరు కూడా ప్రభుత్వ భూములను ఆక్రమించడానికి ప్రయత్నిస్తున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో మొత్తం 12 మంది బిఆర్ఎస్ కౌన్సిలర్లు కలిసి, మున్సిపల్ కమిషనర్ కు ఫిర్యాదు అందజేశారు.వెంటనే అక్రమ నిర్మాణాన్ని నిలిపివేయాలిఆక్రమించిన ప్రభుత్వ భూమిని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలిబాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలి డిమాండ్ చేశారు.
భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా కఠిన పర్యవేక్షణ చేపట్టాలని కోరారు. ప్రభుత్వ భూములను కాపాడడం ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని కోరారు.



# ఏసీబీ చిక్కిన దేవరకొండ విద్యుత్తు ఏడిఈ సైదులు

దేవరకొండ నీలగిరి వార్త



దేవరకొండ విద్యుత్తు శాఖలో ఏడిఈ పనిచేస్తున్న సైదులు లంచం తీసుకుంటూ (అవినీతి నిరోధక శాఖ)ఏసీబీ అధికారులకు దొరికిపోయాడు. విద్యుత్తు ఏ డి ఈ అధికారి సైదులు అవినీతికి పాల్పడుతున్నాడని పలుమార్లు ఏసీబీ అధికారులకు ఫిర్యాదులు అందడంతో గురువారం నాడు నేరుగా విద్యుత్ కార్యాలయంలో లంచం తీసుకుంటూ అధికారులకు దొరికిపోయాడు. మండలంలోని కాంట్రాక్టర్ కంబాలపల్లి సబ్ స్టేషన్లో గత సంవత్సరం విద్యుత్తు లైన్ మరమ్మత్తులు కు 10 లక్షల రూపాయలు పైళ్ల సంతకాల విషయంలో డబ్బులు డిమాండ్ చేస్తున్నాడని కాంట్రాక్టర్ ఏసీబీ అధికారులకు సమాచారం అందించాడు .దీంతో ఏసీబీ అధికారులతో నేరుగా కార్యాలయానికి వచ్చి 30 వేల రూపాయలు అందిస్తుండగా ఏసీబీ అధికారులు పట్టుకున్నారు. పూర్తి దర్యాప్తు అనంతరం ఎడిఈ సైదులు పై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలిస్తున్నట్టు ఏసీబీ అధికారులు తెలిపారు.

# వల్లభాపూర్‌లో ప్రభుత్వ పాఠశాల ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమం

ఎల్కతుర్తి నీలగిరి వార్త ప్రతినిధి:

వల్లభాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బద్దం సుదర్శన్ రెడ్డి ఆధ్వర్యంలో ఉపాధ్యాయ బృందం గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించింది ఈ సందర్భంగా తమ పిల్లలను ప్రైవేట్ పాఠశాలలకు పంపిస్తున్న తల్లిదండ్రులను కలసి ప్రభుత్వ పాఠశాలల్లో అందిస్తున్న సౌకర్యాలపై వివరించారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో అనుభవం అంకితభావం నైపుణ్యం కలిగిన శిక్షణ పొందిన ఉపాధ్యాయులు సేవలందిస్తున్నారని తెలిపారు విద్యార్థుల అభివృద్ధికి అనుగుణంగా గ్రంథాలయం ప్రయోగశాలలు డిజిటల్ తరగతి గదులు ఆటస్థలం ఆట సామగ్రి వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు బాలికలకు స్వీయ రక్షణ శిక్షణ ఉన్నత చదువులపై అవగాహన కార్యక్రమాలు వ్యక్తిత్వ వికాస శిక్షణలు కూడా నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు అదేవిధంగా విద్యార్థులకు ఉచితంగా పాఠ్యపుస్తకాలు రాతపుస్తకాలు రెండు జతల యూనిఫార్ములు మధ్యాహ్న భోజనం అందిస్తున్నట్లు పేర్కొన్నారు రాష్ట్ర ప్రభుత్వం ఈ విద్యా సంవత్సరంలో ఉదయం అల్పాహారం అలాగే 15 రకాల వస్తువులతో కూడిన విద్యా కిట్‌ను కూడా అందజేస్తోందని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి వెంకట స్వామి పద్మలత వెంకట సుహాసిని కల్యాణి రమాదేవి శోభారాణి ప్రేమ్ ప్రసాద్ రావు అఖిల తదితరులు పాల్గొన్నారు





# కలిసికట్టుగా పోరాడుదాం

## జేఏసీ చైర్మన్ దారం శ్రీనివాస్ రెడ్డి పిలుపు...


నీలగిరి వార్త కరీంనగర్ ప్రతినిధి




తెలంగాణ రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ పిలుపు మేరకు, ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కోసం రేపు మధ్యాహ్నం ఒంటి గంటకు స్థానిక కలెక్టరేట్ ఆవరణంలో భోజన విరామ సమయంలో నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం నిర్వహించబడుతుంది.కరీంనగర్ జిల్లా ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో జరుగనున్న ఈ కార్యక్రమంలో ఉద్యోగులు, ఉపాధ్యాయులు, పెన్షనర్లు, డ్రైవర్లు భారీగా పాల్గొనుటుంన్నారు. ప్రభుత్వం తక్షణమే సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలనే డిమాండ్‌తో నిర్వహించబడుతున్న ఈ నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరుగుతుంది.

# పుట్టగొడుగుల పెంపకం పై ఉచిత శిక్షణ

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:






కామారెడ్డి జిల్లా నసురుల్లాబాద్ మండల కేంద్రంలోనీ కెనరా బ్యాంకు గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణ సంస్థ (అర్సెటి) కామారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో ఉచిత శిక్షణలో భాగంగా ఈ నెల 27వ తేదీ నుంచి పుట్టగొడుగుల పెంపకం కోసం దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ అమర్ సింగ్ తెలిపారు. ఈ ఉచిత శిక్షణకు కామారెడ్డి జిల్లా నిరుద్యోగ పురుష అభ్యర్థులు అర్హులన్నారు. శిక్షణ సమయంలో ఉచిత శిక్షణ, బోజన వసతి పూర్తిగా ఉచితం అన్నారు. దరఖాస్తు కొరకు ఆధార్ కార్డు, రేషన్ కార్డు, స్టడీ సర్టిఫికెట్,పాన్ కార్డు జిరాక్స్ లు, ఐదు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలతో నసురుల్లాబాద్ మండల కేంద్రంలోని ట్రైబల్ గురుకుల వెనకాల గల అర్సెటి కార్యాలయంలో సంప్రదించాలరన్నారు. మరిన్ని వివరాలకు 9247540478 నెంబర్ కి సంప్రదించాలని తెలిపారు.

# కుపాముల మాంటిస్సోరి పాఠశాలలో "సురక్షితంగా ఇంటికి చేరుదాం 'అరైవ్ అలైవ్'"

ప్రచారంలో జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్"

జిల్లా ఎస్పీ కే నరసింహ

అవగాహన సదస్సు,కు హాజరైన జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఐఏఎస్, జిల్లాఎస్పీ నరసింహ ఐపిఎస్.

చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి దారి తీస్తుంది - జిల్లా కలెక్టర్.

రోడ్డు భద్రతా నియమాలు పాటించేలా తల్లిదండ్రుల నుండి పిల్లలు ప్రామిస్ తీసుకోవాలి - జిల్లా ఎస్పీ.

మునగాల ప్రతినిధి నీలగిరివార్త: ఏప్రిల్ 16

మునగాల:తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక "అరైవ్ అలైవ్," రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమంలో భాగంగా, మునగాల మండలంలోని ఆకుపాముల వద్ద గల మాంటిస్సోరి పాఠశాల విద్యార్థులతో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల చే రోడ్డు భద్రత ప్రతిజ్ఞ చేయించారు, పాఠశాల బస్సు డ్రైవర్ల కు, ఉపాధ్యాయులకు, విలేకరులకు హెల్మెట్లు అందించారు. ఈ కార్యక్రమంలో మండల కేంద్రానికి చెందిన ప్రజ్ఞ స్కూల్, గాయత్రి స్కూల్ పిల్లలు, ఉపాద్యాయులు, బస్సు డ్రైవర్లు పాల్గొన్నారు. ఈకార్యక్రమం నందు పాల్గొన్న విద్యార్థులను ఉద్దేశించి కల్కక్టర్ మాట్లాడుతూ, చిన్న తప్పు పెద్ద ప్రమాదానికి, నష్టానికి కారణం అవుతుంది అన్నారు, నేటి యువత రేపటి దేశ భవిష్యత్తు అన్నారు, రోడ్డు భద్రతపై అవగాహన కల్పిస్తూ, తమ ఇంట్లోని పెద్దలకు, పక్కింటి వారికీ మరియు తమ స్థానిక ప్రాంతాల్లో ని వ్యక్తులకు రోడ్డు భద్రత నియమాల గురించి తెలియజేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలను గణనీయంగా తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం దీన్ని అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని, పోలీస్ శాఖ, రవాణా శాఖ, ఇతర శాఖలు సంయుక్తంగా ఈప్రచారాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. స్కూల్ బస్సుల్లో ప్రయాణం చేసేటప్పుడు చేతులు బయట పెట్టవద్దు. రోడ్డు నియమాలు పాటించేలా పిల్లలు తల్లిదండ్రులకు తెలపాలి,రోడ్డు భద్రత నియమలపై స్కూల్ లో పాఠాలు చెప్పాలని స్కూల్ అధికారులను కలక్టర్ ఆదేశించారు. ఇతరులకు ఆదర్శంగా ఉండాలని కోరారు. ప్రయాణ సమయంలో తీసుకునే జాగ్రత్తలు ప్రయాణికులను సురక్షితంగా గమ్యం చేరుస్తుంది అన్నారు.ఈసందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలను తప్పనిసరిగా పాటించి సురక్షితంగా ఇంటికి చేరుకోవాలని, వారి కుటుంబ సభ్యులు వారి కోసం ఇంట్లో ఎదురుచూస్తుంటారు అని గుర్తుంచుకోవాలి.రేపటి దేశ భవిష్యత్తు నేటి విద్యార్థులే పునాదులు. ప్రస్తుత సమాజంలో చాలా మంది నిర్లక్ష్యంగా వాహనాలు నడుపుతూ రోడ్డు ప్రమాదాల బారిన పడి మృత్యువాత పడుతున్నారు. డిఫెన్సివ్ డ్రైవింగ్ చేయడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించవచ్చు. పిల్లలు పాఠశాలకు వెళ్ళేటప్పుడు స్కూల్ బస్సు ఎక్కడం దిగడం చేస్తుంటారు,బస్సులో జాగ్రత్తగా ఉండాలి. పిల్లల పట్ల తల్లిదండ్రులు బాధ్యతగా ఉంటారు అలాగే తల్లిదండ్రుల పట్ల పిల్లలు కూడా జాగ్రత్తగా ఉండాలి అంటే తల్లిదండ్రులు వాహనాలపై బయటకు వెళ్ళేటప్పుడు ద్విచక్రవాహనాలు హెల్మెట్ ధరించాలి, కార్లలో వెళ్లే వారు సీట్ బెల్ట్ పెట్టుకునేలా తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేయాలి ప్రామిస్ తీసుకోవాలని అన్నారు. రోడ్లు దాటేటప్పుడు ఇండికేటర్ వేసుకోవాలి, చేయి ఎత్తి అవతలి వాహనాలకు సూచన చేయాలి అని చెప్పండి, రోడ్డుపై యడమ వైపున ప్రయాణించాలి అని చెప్పండి అన్నారు. నియమాలు పాటిస్తూ డిఫెన్సివ్ డ్రైవింగ్ చేస్తే సురక్షితంగా గమ్యం చేరుతారు. తల్లిదండ్రులలో, అన్నలతో, బంధువులతో ప్రామీస్ తీసుకోవాలి, ఉత్తరాలు రాయాలి అని కోరారు. ఈకార్యక్రమంలో కోదాడ రోడ్ ట్రాన్స్పోర్ట్ ఇన్స్పెక్టర్ జిలానీ, మునగాల సర్కిల్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎస్సై బిప్రవీణ్ కుమార్, మోతే ఎస్సై అజయ్, స్కూల్ డైరెక్టర్ వెంకటేశ్వర రావు, ప్రజ్ఞ స్కూల్, గాయత్రి స్కూల్ ఉపాద్యాయులు పాల్గొన్నారు.







# చందుర్తిలో ఘనంగా 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' సభ.

నీలగిరి వార్త వేములవాడ ప్రతినిధి

ముఖ్య అతిథిగా హాజరైన అదనపు కలెక్టర్ గడ్డం నగేష్

రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం 'ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక' మండల సభను నిర్వహించాగా,ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేశారు. సభ ప్రారంభంలో తెలంగాణ గీతాన్ని ఆలపించగా, అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పంపిన సందేశాన్ని అధికారులు చదివి వినిపించారు. రహదారి భద్రతపై అవగాహన కల్పిస్తూ 'అరైవ్.. అలైవ్' కార్యక్రమంలో భాగంగా అందరితో ప్రతిజ్ఞ చేయించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి అర్హుడికి అందాలనేదే ఈ సభ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అనంతరం పలు అంగన్‌వాడీ కేంద్రాలకు ఆక్వా గార్డ్ నీటి శుద్ధి యంత్రాలను, వ్యవసాయ అవసరాల కోసం డ్రోన్‌ను, లబ్ధిదారులకు మూడు నెలల కోటా సన్నబియ్యం పంపిణీ చేశారు. మండలంలో పథకాల అమలు తీరును ఎంపీడీఓ రాధ వివరించారు. ఇందిరమ్మ ఇండ్ల పథకం కింద 525 మందికి మంజూరు కాగా, ఇప్పటికే 98 ఇళ్లు పూర్తయ్యాయని, మిగిలిన 427 ఇళ్లు పురోగతిలో ఉన్నాయని తెలిపారు. మహాలక్ష్మి పథకం ద్వారా 6,688 కుటుంబాలు గ్యాస్ సిలిండర్ లబ్ధి పొందుతున్నాయని, గృహజ్యోతి కింద 7,064 కుటుంబాలకు ఉచిత విద్యుత్ అందుతోందని పేర్కొన్నారు. అలాగే రైతు సంక్షేమంలో భాగంగా 3,535 మందికి రుణమాఫీ, 10,867 మందికి రైతు భరోసా వర్తించిందని వెల్లడించారు. మహిళా సంఘాల బలోపేతానికి 401 సంఘాలకు బ్యాంకు లింకేజీ, 831 సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందించినట్లు వివరించారు. 10,119 మంది మహిళలకు ఇందిరమ్మ చీరలు, 1,072 మందికి కళ్యాణలక్ష్మి/షాదీ ముబారక్ పథకాలు అందాయని తెలిపారు. అనంతరం వ్యవసాయ, ఉద్యానవన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన స్టాళ్లను అదనపు కలెక్టర్ సందర్శించారు. పథకాల ద్వారా పొందుతున్న ప్రయోజనాలపై లబ్ధిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి రవీందర్ రెడ్డి, తహసీల్దార్ భూపతి, ఎంపీఓ ప్రదీప్ కుమార్, వ్యవసాయ అధికారి దుర్గారాజ్ తదితర అధికారులు, మండల సర్పంచ్ లు ప్రజా ప్రతినిధులు ఐసిడిఎస్ సూపర్వైజర్ శంకరమ్మ అంగన్వాడి టీచర్లు ప్రజలు పాల్గొన్నారు.





# తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి సభ్యునిగా మహమ్మద్ ఘూజి నియామకం

కామారెడ్డి జిల్లా ప్రతినిధి: నీలగిరి వార్త:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తెలంగాణలోని అన్ని విశ్వవిద్యాలయాలకు పాలకమండలి సభ్యులను నియమిస్తూ కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర గవర్నర్ పేరు మీదుగా రాష్ట్ర ప్రభుత్వ కార్యదర్శి డాక్టర్ యోగిత రాణ ఉత్తర్వులను జారీ చేశారు. ఈ ఉత్తర్వుల్లో భాగంగా కామారెడ్డి జిల్లా చెందిన మహమ్మద్ ఘూజి ని తెలంగాణ యూనివర్సిటీ పాలకమండలి (ఈసీ) సభ్యునిగా నియమిస్తూ జీవో విడుదలైంది. ఈ సందర్భంగా మహమ్మద్ ఘూజి తన ఆనందాన్ని వ్యక్తం చేస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి = రేవంత్ రెడ్డి కి, ముఖ్యంగా ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్రం పేరుతో స్థాపించబడిన తెలంగాణ యూనివర్సిటీ ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో ఉండటం గర్వకారణమని ఆయన అన్నారు. విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం అన్ని రంగాలలో కృషి చేస్తూ, యూనివర్సిటీని ఉన్నత స్థానంలో నిలిపేందుకు అధికారులతో సమన్వయంగా పనిచేస్తానని తెలిపారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వానికి, తెలంగాణ యూనివర్సిటీకి మంచి పేరు తీసుకురావడానికి తన శాయశక్తులా కృషి చేస్తానని మహమ్మద్ ఘూజి స్పష్టం చేశారు.

